RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
LGTV
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,259 | పేజీలు -12 | బుధవారం - 14 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



## మరోసారి చెప్తున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర: విజయసాయిరెడ్డి

- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చిన విజయసాయిరెడ్డి
- దసరా నాటికి పేరు, జెండా, ఎజెండా సిద్ధమవుతాయని ప్రకటన
- రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటే తన లక్ష్యమన్న విజయసాయి
- గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరమైన విజయసాయి

# నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు రిజర్వేషన్లు ఖరారు

### 123 పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు 41.. ఎస్సీలకు 16

- ★ఎస్టీలకు 4 కేటాయింపు
- ★మహిళలకు 50 శాతం సీట్లు
- ★కర్నూలు, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు ఎస్సీలకు; మంగళగిరి-తాడేపల్లి ఎస్టీకి
- ★ 50 శాతం స్థానాల్లో మహిళలే గద్దెనెక్కనున్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో వార్డుల వారీ రిజర్వేషన్లు కూడా విడుదల
- ★శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో మహిళలదే పైచేయి..



అమరావతి : నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 17 నగరపాలక సంస్థల్లో మేయర్ పదవులను ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-5, మహిళలు (జనరల్)-5, జనరల్ (అన్‌రిజర్వ్‌డ్)కు 4 కేటాయించారు. 106 పురపాలక సంఘాల్లో ఎస్టీ-3, ఎస్సీ-14, బీసీ-36, మహిళలు(జనరల్)-27, అన్ రిజర్వ్‌డ్‌కు 26 ఛైర్‌పర్సన్ పదవులు కేటాయిస్తూ సోమవారం పురపాలకశాఖ గెజిట్ విడుదల చేసింది. మొత్తం 123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో.. మిగతా 2 లో

## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్..

### పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం



- ▶▶వివిధ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవుల కాలపరిమితి పొడిగింపు
- ▶▶మరో రెండు నెలల పాటు పదవీకాలం పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ▶▶సంక్షేమ, అభివృద్ధి పనుల కొనసాగింపు కోసమే ఈ నిర్ణయం అన్న ప్రభుత్వం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

## జంతర్‌మంతర్ బంద్.. రామ్‌లీలాలో గళం విప్పాలంటే రోజుకు రూ.1.21 లక్షలు!



- రామ్‌లీలా మైదానంలో ఒక్కరోజు బుకింగ్‌కు రూ.1.21 లక్షల వరకు ఖర్చు
- ఈ ఏడాది డిసెంబరు 29, 30, 31 తేదీల్లోనే బుకింగ్ అవకాశం
- ఉచిత నిరసన ప్రాంతంలో 150 మందికే అనుమతి
- జంతర్ మంతర్ స్థానంలో మూడు కొత్త నిరసన వేదికలు
- మైదాన్ బుకింగ్‌కు ఢిల్లీ పోలీసుల నిరభ్యంతర పత్రం తప్పనిసరి



## మోదీపై వ్యాఖ్యలు.. పరువు నష్టం కేసులో రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

- పరువునష్టం కేసు విచారణపై కింది కోర్టు విచారణపై స్టే
- మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు
- నాలుగు వారాల్లో స్పందన తెలియజేయాలని ఆదేశం



## ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేటీ
- ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

# సీట్ల సర్దుబాటుపై చర్చలు.. పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ

### స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు

అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా..



పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా ధమాకా.. ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!

### సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు దసరా బోనస్

- కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లింపు
- పర్మినెంట్ కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా
- అర్హులైన పర్మినెంట్ కార్మికులకు గరిష్ఠంగా రూ.1,53,913
- పండుగకు ముందే ఖాతాల్లో బోనస్ జమ చేయనున్న యాజమాన్యం



హైదరాబాద్: దసరా పండుగ వేళ సింగరేణి కార్మికులకు తీపి కబురు అందింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్టు వారికీ బోనస్ ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి మిగతా 2 లో



## విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర: కిషన్ రెడ్డి

- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ
- వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి

# ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా? కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

### తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు

- ★ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ★ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- ★తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ
- ★రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నారు



హైదరాబాద్: ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన మిగతా 2 లో

## హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు



- ▶హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్
- ▶స్థానిక వెండర్ల ద్వారానే డీపీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన
- ▶దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి
- ▶కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ
- ▶పాత విధానం తేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# సింగరేణి కార్మికులకు దసరా ధమాకా.. ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!

హైదరాబాద్: దసరా పండుగ వేళ సింగరేణి కార్మికులకు తీపి కబురు అందింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్టు వారికీ బోనస్ ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. మరోవైపు సంస్థ నికర లాభాల్లో 34 శాతం వాటాను పర్మినెంట్ కార్మికులకు పంపిణీ చేయనున్నారు. దీంతో సింగరేణి కార్మికుల ఇళ్లలో పండుగ సందడి నెలకొంది. సింగరేణి సాధించిన నికర లాభాల్లో 34 శాతాన్ని పర్మినెంట్ కార్మికులకు బోనస్‌గా అందించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు అర్హులైన ప్రతి కార్మికుడికి గరిష్ఠంగా రూ.1,53,913 వరకు అందనుంది. పండుగకు ముందే ఈ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. గతేడాది తరహాలోనే ఈసారి కూడా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించనున్నారు. ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించ నున్నారు. దీంతో సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లోనూ దసరా ఆనందం నిండనుంది. బొగ్గు గనుల్లో రేయింబవళ్లు శ్రమిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని యాజమాన్యం పేర్కొంది. పండుగ వేళ బోనస్ ప్రకటనతో కార్మికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## మోదీపై వ్యాఖ్యలు.. పరువు నష్టం కేసులో
# రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో కింది కోర్టు విచారణపై మధ్యంతర స్టే విధించింది. రాహుల్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పరువునష్టం కేసును కొట్టివేయాలన్న రాహుల్ అభ్యర్థనను బాంబే హైకోర్టు గతంలో తిరస్కరించింది. ఈ ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాలు చేశారు. రాహుల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. తదుపరి విచారణ జరిగే వరకు కింది కోర్టు ప్రక్రియను నిలిపివేస్తూ ధర్మాసనం ఆదేశాలిచ్చింది. 2018 సెప్టెంబరులో రాజస్థాన్‌లో జరిగిన ఓ సభలో ప్రధాని మోదీని ఉద్దేశించి రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేత మహేశ్ ముకుంచంద్ శ్రీశ్రిమాల్ ఫిర్యాదు చేశారు. 'చోరోంకే సర్దార్', 'కమాండర్ ఇన్ థీఫ్' వంటి పదాలతో ప్రధాని ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీ సభ్యుల గౌరవాన్ని కూడా దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులోని అంశాలను పరిశీలించిన గిర్గావ్ మెజిస్ట్రేట్ కోర్టు 2019 ఆగస్టులో రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. ఈ క్రిమినల్ చర్యలను రద్దు చేయాలని ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించారు. అయితే, సమన్ల జారీలో స్పష్టమైన చట్టవిరుద్ధత కనిపించడం లేదంటూ సెప్టెంబరు 8న హైకోర్టు ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. వ్యాఖ్యలు పరువునష్టం కిందకు వస్తాయా? వాటి ప్రభావం ఎంత? అన్నది విచారణలో తేలాల్సి ఉందని పేర్కొంది. సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు రాహుల్‌కు ఆరు వారాల పాటు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు నుంచి మినహాయింపు కూడా ఇచ్చింది.

## ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్..
# కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

అమరావతి: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. ఆలయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకోగా, పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. విజయ్ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రాష్ట్రానికి రావడంతో విజయవాడ నగరంలో కోలాహలం నెలకొంది. ఆయన రాకను తెలుసుకున్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గన్నవరం విమానాశ్రయానికి తరలివచ్చారు. ఆయన కాన్వాయ్‌ను అనుసరిస్తూ అభిమానులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

## ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: కవిత డిమాండ్

హైదరాబాద్: తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. హోంమంత్రిత్వ శాఖను కూడా పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, 2026 కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో అవసరమైన సవరణలు చేసి ఆదివాసీ, గిరిజన యువతకు పూర్తి న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## తిరుమలలో సాధారణంగా భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలు

తిరుపతి: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టైమ్ స్లాట్ టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పాలను అందిస్తోంది. నిన్న మొత్తం 83,322 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 31,312 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ. 2.93 కోట్లుగా నమోదైంది.

# ఓట్ల చోరీతో అధికారం నిలబెట్టుకునే పన్నాగం

హైదరాబాద్: భాజపా ఉనికి ఉన్న రాష్ట్రాల్లో సర్ ద్వారా ఓట్లను తొలగించి అధికారాన్ని కైవసం చేసుకుంది. బెంగాల్, బిహార్, హరియాణా, మహారాష్ట్రల్లో భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవడమే ఇందుకు ఉదాహరణ. సర్ అమలు చేయని, భాజపా ఉనికి లేని రాష్ట్రాల్లోనే ఇతర పార్టీలు విజయం సాధించాయి. 2014లో దేశంలో 81 కోట్ల ఓట్లు ఉండేవి. 2019లో 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగాయి. మరి 2029 ఎన్నికల నాటికి ఎన్ని ఉండాలి? సర్ పేరిట ఇప్పటికే 13 కోట్లు తొలగించారు. ఇంకో ఐదారు కోట్ల ఓట్లు తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుత దేశ జనాభా 140 కోట్లు. సరాసరిగా 70-75% లెక్కేసుకుంటే 100 కోట్లకు పైగా ఓట్లు ఉండాలి. తొలగించినవి పోను 84 కోట్లే ఉన్నాయి. 81, 91, 97 కోట్ల ఓట్లు ఉన్నప్పుడు జనాభా ఎంత? 13 కోట్ల ఓట్లు తొలగించినప్పుడు జనాభా ఎంత? జనాభా పెరిగితే ఓట్లు పెరగాలి కదా? దీనికి ప్రధాని పార్లమెంట్‌లో సమాధానం చెప్పాల్సిందే. దేశ విభజన తర్వాత కోట్ల మంది ప్రజలు పాకిస్థాన్ నుంచి భారత్‌కు తరలివచ్చారు. వారందరికీ ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని నాటి ప్రధాని నెహ్రూ ఆలోచన. 1950 నాటి ఎన్నికల జాబితాల తయారీ ప్రక్రియలో... మీ తండ్రి, తాత ఎవరు, ఎక్కడ నుంచి వచ్చారని కొన్ని కాలమ్స్ పెట్టారు. ఇందిరాగాంధీ, వాజ్‌పేయిల హయాంలో.. లిస్ట్‌లో లేని వారికి ఓటు కల్పించడానికే సర్‌ను ఉపయోగించారు. 2014లో భాజపా వచ్చాక, అధికారాన్ని పదిలం చేసుకోవాలని... ప్రాంతాలు, భాషలు, జాతులు, మతాల మధ్య చిచ్చుపెట్టారు. తమను వ్యతిరేకించే వారి ఓట్లన్నీ తొలగించాలని కుట్ర పన్నారు. "భారత ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాల్లో తప్పులు జరుగుతున్నాయని అందులోని ఇద్దరు సభ్యులే చెబుతున్నారు. అలాంటప్పుడు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలకు ఉన్న అభ్యంతరాలేంటి, ఆయన్ని ఎందుకు కాపాడుతున్నారు, మీతో కలిసి ఓట్లు తొలగించడమే ఇందుకు కారణం కాదా" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపుతో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో.. దిల్లీలో సోమవారం ఇండియా కూటమి చేపట్టిన 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు సోమవారం దిల్లీకి తరలివచ్చారు. ర్యాలీకి ముందు.. పోరాట పంథాపై తెలంగాణభవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఆనాడు భగత్‌సింగ్ నేతృత్వంలో సైమన్ గో బ్యాక్ నినాదమే దేశ స్వాతంత్ర్య పోరాటానికి దారులు వేసింది. నేడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో జ్ఞానేశ్ గో బ్యాక్ నినాదమే భాజపా నుంచి దేశానికి విముక్తి కల్పిస్తుంది. దీన్నే మరో స్వాతంత్ర్య పోరాటస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిద్దాం. ఎన్నికల ప్రధాన అధికారిని.. ప్రధాని, ప్రధాన ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కమిటీగా ఏర్పడి ఎన్నుకునేవారు. 2023లో మోదీ ప్రభుత్వం చట్టాన్ని సవరించి ఈ ఎన్నిక కమిటీలో సీజేఐని తొలగించి, కేంద్ర హోంశాఖ మంత్రిని తీసుకొచ్చింది. జ్ఞానేశ్‌కుమార్ వద్దని రాహుల్‌గాంధీ పూర్తిగా వ్యతిరేకించినా.. ప్రతిపక్షం గొంతు నొక్కుతూ ప్రధాని, హోంమంత్రి ఆయన్నే నియమించారు. వారిచ్చిన టాస్క్ ప్రకారమే.. బిహార్, బెంగాల్, హరియాణా, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఆ పార్టీని వ్యతిరేకిస్తున్న దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీలు, యువత ఓట్లను జ్ఞానేశ్‌కుమార్ తీసేయించారు. సోషల్ మీడియాను ఏఐతో అనుసంధానించి.. భాజపాకు, మోదీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న వారి ఓట్లనూ తొలగిస్తున్నారు. ఈ కుట్రను మొదటిసారిగా బయటపెట్టింది రాహుల్‌గాంధీ. ఆయన నేతృత్వంలో భాజపా దురాగతాలను సమర్థంగా తిప్పికొడతాం" అని వివరించారు. ప్రజల మధ్య విభజన తేవాలనే కుట్ర.

# జంతర్‌మంతర్ బంద్.. రామ్‌లీలాలో గళం విప్పాలంటే రోజుకు రూ.1.21 లక్షలు!

ఢిల్లీ: ఢిల్లీలో నిరసన ప్రదర్శనలకు వేదిక మారింది. గతంలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు నిర్వహించే వారు ఇప్పుడు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. అయితే కొత్తగా కేటాయించిన రామ్‌లీలా మైదాన్‌లో నిరసన చేపట్టాలంటే భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. రోజుకు రూ.50 వేల అద్దెతో పాటు ఇతర చెల్లింపులు కలిపి తొలిరోజే రూ.1.21 లక్షల వరకు వెచ్చించాల్సి వస్తోంది. దీనికి తోడు ఈ ఏడాదిలో డిసెంబరు 29, 30, 31 తేదీలు మినహా మైదాన్ అందుబాటులో లేదని అధికారులు చెబుతున్నారు.

### రోజుకు రూ.50 వేల అద్దె

ఢిల్లీలోని 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రామ్‌లీలా మైదాన్‌లో సుమారు 50 వేల మంది పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ మైదాన్ బుకింగ్ కోసం రోజుకు రూ.50 వేలు చెల్లించాలి. అదనంగా రూ.55 వేల సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వాలి. ఇది తిరిగి చెల్లిస్తారు. పన్నులతో కలిపి ఒక్కరోజు బుకింగ్‌కు తొలుత రూ.1.21 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు వెల్లడించారు. మైదాన్‌లో చిన్న ప్రాంతాన్ని ఉచిత నిరసనలకు కేటాయించినా.. అక్కడ కేవలం 150 మందికే అవకాశం ఉంది.

### పోలీసుల అనుమతి తప్పనిసరి

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన విభాగం ద్వారా మైదాన్‌ను బుక్ చేసుకోవాలి. దరఖాస్తుకు ఢిల్లీ పోలీసుల నిరభ్యంతర పత్రం తప్పనిసరి. అక్టోబరు 11న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జంతర్ మంతర్‌ను నిరసన వేదికల జాబితా నుంచి తొలగించారు. దాని స్థానంలో రామ్‌లీలా మైదాన్, బురారీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ మైదాన్‌లను కేటాయించారు. ఈ మూడు ప్రాంతాల్లో నిరసనల నిర్వహణకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రత్యేకంగా విడుదల చేస్తామని పోలీసులు తెలిపారు.

### ట్రాఫిక్ సమస్యలూ తప్పవు

రామ్‌లీలా మైదాన్ రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతంలో ఉంది. సమీపంలో మూడు ఆసుపత్రులు, మున్సిపల్ సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి. భారీ సభలు జరిగినప్పుడు చుట్టుపక్కల రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అధికారులు చెబుతున్నారు. అసఫ్ అలీ రోడ్డులో వాహనాల రాకపోకలను వన్‌సైడ్‌గా మార్చడంతో పాటు ఇతర మార్గాల్లోనూ మళ్లింపులు చేపట్టాల్సి వస్తుంది. 2014లో ఇక్కడ జరిగిన బీజేపీ సభ కారణంగా దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఐటీఓ వరకు ట్రాఫిక్ స్తంభించిందని ఓ అధికారి గుర్తుచేశారు.

### చరిత్రకు సాక్షిగా మైదాన్

ఒకప్పుడు చెరువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని 1930 నాటికి చదును చేశారు. 1932 నుంచి ఇక్కడ రామ్‌లీలా వేడుకలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత శరణార్థులకు ఉపాధి కల్పించేలా 1951లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. అనంతరం దేశ రాజకీయాల్లోనూ ఈ మైదాన్ కీలక వేదికగా నిలిచింది. 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటించిన రోజున జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇక్కడ సభలో ప్రసంగించారు. 2013లో అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఇక్కడే ప్రమాణ స్వీకారం చేశారు.

# నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు రిజర్వేషన్లు ఖరారు

అమరావతి : నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 17 నగరపాలక సంస్థల్లో మేయర్ పదవులను ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-5, మహిళలు (జనరల్)-5, జనరల్ (అన్‌రిజర్వ్‌డ్)కు 4 కేటాయించారు. 106 పురపాలక సంఘాల్లో ఎస్టీ-3, ఎస్సీ-14, బీసీ-36, మహిళలు(జనరల్)-27, అన్ రిజర్వ్‌డ్‌కు 26 ఛైర్‌పర్సన్ పదవులు కేటాయిస్తూ సోమవారం పురపాలకశాఖ గెజిట్ విడుదల చేసింది. మొత్తం 123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో.. బీసీలకు 41, ఎస్సీలకు 16, ఎస్టీలకు 4 స్థానాలు కేటాయించారు. 50 శాతం స్థానాల్లో మహిళలే గద్దెనెక్కనున్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో వార్డుల వారీ రిజర్వేషన్లు కూడా విడుదల చేశారు. కర్నూలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలను ఎస్సీలకు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఎస్టీకి దక్కాయి. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థతో పాటు గుంటూరు, కడప, శ్రీకాకుళం, విజయనగరం కార్పొరేషన్లలో మహిళలే మేయర్లు కానున్నారు.

### శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో మహిళలదే పైచేయి..

శ్రీకాకుళం జిల్లాలోని మూడు మున్సిపాలిటీలూ మహిళలకే దక్కాయి. పార్వతీపురం మన్యం జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో రెండింట్లో బీసీ మహిళలకే అవకాశం లభించింది. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీలు రెండూ మహిళలకే దక్కాయి. బాపట్ల జిల్లాలోని మూడింటిలో రెండు మహిళలకే కేటాయించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 6 పురపాలక సంఘాల్లో నాలుగు చోట్ల మహిళలు ఛైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యే అవకాశం లభించింది. వైఎస్సార్ కడప జిల్లాలో 8 పురపాలక సంఘాలు ఉండగా.. ఐదు మహిళలకు దక్కాయి. కర్నూలు జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో రెండుచోట్ల మహిళలకు అవకాశం లభించింది. తూర్పుగోదావరి జిల్లాలోని మూడింటిలో రెండు మహిళలకే దక్కాయి. విజయనగరం జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో మూడూ మహిళలకు లభించాయి.

కాకినాడ నగరపాలక సంస్థలో 2005 ఎన్నికల్లో బీసీ మహిళ, 2017 ఎన్నికల్లో జనరల్ మహిళలు మేయర్లుగా ఎన్నికయ్యారు. ఈసారి అక్కడి నుంచి బీసీ మహిళకు మేయర్‌గా ఎన్నికయ్యే అవకాశం లభించింది. కాకినాడ జిల్లాలోని మున్సిపాలిటీల్లో మూడు ఎస్సీలకు దక్కాయి. బాపట్ల జిల్లాలోని మూడింట రెండు ఎస్సీలకు లభించాయి. ప్రకాశం జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలూ జనరల్ అయ్యాయి. పల్నాడు జిల్లాలోని ఎనిమిదింటిలో నాలుగు జనరల్‌గా నిర్ణయించారు.

### జిల్లాల వారీగా పురపాలక సంఘాల రిజర్వేషన్ల వివరాలు

మొత్తం 106: ఎస్టీ జనరల్ 2, ఎస్టీ మహిళ 1, ఎస్సీ జనరల్ 7, ఎస్సీ మహిళ 7, బీసీ జనరల్ 18, బీసీ మహిళ 18, జనరల్ మహిళ 27, జనరల్ (అన్ రిజర్వ్‌డ్) 26.

శ్రీకాకుళం: ఇచ్ఛాపురం (బీసీ మహిళ), పలాస-కాశీబుగ్గ (మహిళ జనరల్), ఆమదాలవలస (మహిళ జనరల్).

విజయనగరం: రాజాం (బీసీ మహిళ), నెల్లిమర్ల (బీసీ జనరల్), బొబ్బిలి (మహిళ జనరల్),

పార్వతీపురం మన్యం: పార్వతీపురం (మహిళ జనరల్), సాలూరు (బీసీ మహిళ), పాలకొండ (బీసీ మహిళ).

అనకాపల్లి: నర్సీపట్నం (బీసీ మహిళ), యలమంచిలి (మహిళ జనరల్).

తూర్పు గోదావరి: నిడదవోలు (ఎస్సీ మహిళ), కొవ్వూరు (మహిళ జనరల్), మండపేట (జనరల్).

కాకినాడ: ఏలేశ్వరం (ఎస్సీ మహిళ), సామర్లకోట (ఎస్సీ జనరల్), పిఠాపురం (ఎస్సీ జనరల్), తుని (బీసీ మహిళ), గొల్లప్రోలు (జనరల్), పెద్దాపురం (జనరల్).

బీఆర్ అంబేడ్కర్ కోనసీమ: ముమ్మిడివరం (బీసీ మహిళ), రామచంద్రపురం (బీసీ జనరల్), అమలాపురం (జనరల్).

ఏలూరు: చింతలపూడి (ఎస్సీ మహిళ), నూజివీడు (ఎస్సీ జనరల్), జంగారెడ్డిగూడెం (బీసీ మహిళ).

పశ్చిమ గోదావరి: పాలకొల్లు (బీసీ మహిళ), నరసాపురం (మహిళ జనరల్), ఆకివీడు (మహిళ జనరల్), భీమవరం (మహిళ జనరల్), తణుకు (జనరల్), తాడేపల్లిగూడెం (జనరల్).

కృష్ణా: ఉయ్యూరు (ఎస్సీ జనరల్), గుడివాడ (బీసీ మహిళ), తాడిగడప (బీసీ జనరల్), పెడన (మహిళ జనరల్).

ఎన్టీఆర్: కొండపల్లి (ఎస్సీ మహిళ), తిరువూరు (బీసీ జనరల్), జగ్గయ్యపేట (మహిళ జనరల్), నందిగామ (జనరల్).

గుంటూరు: పొన్నూరు (మహిళ జనరల్), తెనాలి (జనరల్).

పల్నాడు: పిడుగురాళ్ల (బీసీ జనరల్), సత్తెనపల్లి (బీసీ జనరల్), చిలకలూరిపేట (మహిళ జనరల్), మాచర్ల (మహిళ జనరల్), గురజాల (జనరల్), దాచేపల్లి (జనరల్), వినుకొండ (జనరల్), నరసరావుపేట (జనరల్).

బాపట్ల: చీరాల (ఎస్సీ మహిళ), బాపట్ల (ఎస్సీ జనరల్), రేపల్లె (మహిళ జనరల్).

ప్రకాశం: కందుకూరు (జనరల్), చీమకుర్తి (జనరల్), అద్దంకి (జనరల్), దర్శి (జనరల్).

మార్కాపురం: పొదిలి (ఎస్సీ జనరల్), కనిగిరి (మహిళ జనరల్), గిద్దలూరు (జనరల్), మార్కాపురం (జనరల్).

నెల్లూరు: గూడూరు (ఎస్టీ మహిళ), అల్లూరు (ఎస్టీ జనరల్), బుచ్చిరెడ్డిపాలెం (మహిళ జనరల్), ఆత్మకూరు (మహిళ జనరల్), కావలి (జనరల్).

తిరుపతి: సూళ్లూరుపేట (ఎస్సీ మహిళ), పుత్తూరు (బీసీ జనరల్), శ్రీకాళహస్తి (బీసీ జనరల్), వెంకటగిరి (మహిళ జనరల్), నాయుడుపేట (మహిళ జనరల్).

చిత్తూరు: కుప్పం (ఎస్సీ జనరల్), పుంగనూరు (బీసీ మహిళ), పలమనేరు (మహిళ జనరల్), నగరి (జనరల్).

అన్నమయ్య: మదనపల్లె (బీసీ జనరల్), రాయచోటి (బీసీ జనరల్), బి.కొత్తకోట (బీసీ జనరల్).

వైఎస్సార్ కడప: యర్రగుంట్ల (బీసీ మహిళ), రాజంపేట (బీసీ మహిళ), కమలాపురం (మహిళ జనరల్), జమ్మలమడుగు (మహిళ జనరల్), పులివెందుల (మహిళ జనరల్), ప్రొద్దుటూరు (జనరల్), బద్వేలు (జనరల్), మైదుకూరు (జనరల్).

అనంతపురం: గుత్తి (ఎస్సీ మహిళ), గుంతకల్లు (బీసీ మహిళ), తాడిపత్రి (బీసీ జనరల్), కళ్యాణదుర్గం (మహిళ జనరల్), రాయదుర్గం (జనరల్)

శ్రీసత్యసాయి: కదిరి (బీసీ మహిళ), హిందూపురం (బీసీ జనరల్), మడకశిర (బీసీ జనరల్), పుట్టపర్తి (బీసీ జనరల్), పెనుకొండ (బీసీ జనరల్), ధర్మవరం (జనరల్).

నంద్యాల: ఆత్మకూరు (ఎస్టీ జనరల్), ఆళ్లగడ్డ (బీసీ మహిళ), నందికొట్కూరు (బీసీ మహిళ), బేతంచెర్ల (బీసీ జనరల్), నంద్యాల (బీసీ జనరల్), డోన్ (మహిళ జనరల్).

కర్నూలు: గూడూరు (బీసీ మహిళ), ఆదోని (మహిళ జనరల్), ఎమ్మిగనూరు (జనరల్).

### ఈ జిల్లాల్లో బీసీలదే ఆధిపత్యం

అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, రాయచోటి, బి.కొత్తకోట పురపాలక సంఘాలు ఉండగా.. అన్ని చోట్లా బీసీలకు అవకాశం దక్కింది. పార్వతీపురం మన్యం జిల్లాలో మూడు పురపాలక సంఘాల్లోనూ మహిళలే ఛైర్‌పర్సన్లు కానున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆరు పురపాలక సంఘాల్లో 5 చోట్ల బీసీలకు పీఠం ఖరారైంది. ధర్మవరం అన్ రిజర్వ్‌డ్ అయింది. నంద్యాల జిల్లాలోని ఆరు పురపాలక సంఘాల్లో నాలుగు చోట్ల బీసీలు ఛైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యే అవకాశం దక్కింది. బీఆర్ అంబేడ్కర్ జిల్లా కోనసీమలోని మూడు పురపాలక సంఘాల్లో రెండు చోట్ల బీసీలకు అవకాశం లభించింది.

### 17 నగరపాలక సంస్థల్లో మేయర్ రిజర్వేషన్లు

శ్రీకాకుళం: మహిళ (జనరల్); విజయనగరం: మహిళ (జనరల్); విశాఖపట్నం: మహిళ (జనరల్); రాజమహేంద్రవరం: ఎస్సీ (జనరల్); కాకినాడ: బీసీ మహిళ; ఏలూరు: బీసీ (జనరల్); మచిలీపట్నం: బీసీ మహిళ; మంగళగిరి-తాడేపల్లి: ఎస్టీ (జనరల్); గుంటూరు: మహిళ (జనరల్); విజయవాడ: జనరల్; ఒంగోలు: జనరల్; నెల్లూరు: జనరల్; తిరుపతి: జనరల్; చిత్తూరు: బీసీ (జనరల్); అనంతపురం: బీసీ (జనరల్); కడప: మహిళ (జనరల్); కర్నూలు: ఎస్సీ మహిళ

మొత్తం 17: ఎస్టీ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్సీ మహిళ 1, బీసీ మహిళ 2, బీసీ జనరల్ 3, మహిళ జనరల్ 5, జనరల్ (అన్ రిజర్వ్‌డ్) 4.

# హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. "కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర: కిషన్ రెడ్డి

హైదరాబాద్: దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్‌ను లక్ష్యంగా చేసుకుని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్..
# పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల పదవీకాలాన్ని మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు తమ విధుల్లో కొనసాగనున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరమైన అభివృద్ధి పనుల అమలుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాటిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పదవుల్లో ఉన్న నేతల పనితీరు, శాఖల మధ్య సమన్వయం ఆధారంగా ఈ పొడిగింపు వర్తిస్తుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పొడిగింపు కాలంలో ప్రజాసేవలో మరింత చురుగ్గా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ పొడిగింపుతో అభివృద్ధి పనుల కొనసాగింపునకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : తెలంగాణలోని పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లోని అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గడ్కరీ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తీరనున్నాయి. వీటితో పాటు, కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్‌ల శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనపై కూడా గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇదే క్రమంలో, నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఇండియన్ రోడ్' కాంగ్రెస్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గడ్కరీని ఆయన ఆహ్వానించారు.

# మరోసారి చెపుతున్నా.. అధికారం
## జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర: విజయసాయిరెడ్డి

అమరావతి: రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. "మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర" అని తన పోస్టులో వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది.

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?
# కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్: ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# నల్లగొండలో ప్రారంభమైన మనోరమ హోటల్





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మనోరమ హోటల్ నేడు ప్రారంభమైంది. వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలనే లక్ష్యంతో హోటల్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.నగర ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నల్లగొండకు వచ్చే సందర్శకులకు రుచికరమైన ఆహారాన్ని అందుబాటులో ఉంచేందుకు మనోరమ హోటల్‌ను ఏర్పాటు చేశారు. నాణ్యత, రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.హోటల్ ప్రారంభంతో స్థానికులకు మరో మంచి ఆహార కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మనోరమ హోటల్ ప్రజల ఆదరణ పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## అంగన్‌వాడీ పోస్టుల అర్హుల, అనర్హుల జాబితా ప్రదర్శన

**ఈ నెల 13 నుంచి 15 వరకు జాబితాలు అందుబాటులో..**

**అభ్యంతరాలకు 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు**



**లోకల్ గైడ్ -- రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 12 :** రంగారెడ్డి జిల్లాలో 125 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హులు, అనర్హుల జాబితాలను ఈ నెల 13, 14, 15 తేదీల్లో ప్రదర్శించనున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. నియామక ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీడీవో, సీడీపీవో కార్యాలయాల్లో ఈ జాబితాలను అందుబాటులో ఉంచనున్నారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటల నుంచి జాబితాలను పరిశీలించవచ్చని అధికారులు పేర్కొన్నారు. జాబితాలపై అభ్యంతరాలు, సందేహాలు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత సీడీపీవో కార్యాలయాల్లో సంప్రదించి తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు:ఆమనగల్లు: శాంతిరేఖ -- 6301822664 చేవెళ్ల: హెప్సిబా -- 8106153150 హయత్‌నగర్: రేణుక -- 7013683325 ఇబ్రహీంపట్నం: వినీతాదేవి -- 9440814542 మహేశ్వరం: దివ్య -- 9030640123 శేరిలింగంపల్లి: కవిత -- 9703630066 షాద్‌నగర్: ఉదయ -- 9951619843

## పద్మారంలో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు.



**జిల్లేడు చౌదరిగూడెం, ( లోకల్ గైడ్ ):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మారం గ్రామంలో దుర్గామాత ప్రత్యేక పూజలు సోమవారం రాత్రి ఎంతో ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో జిల్లెడు చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవాల కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా పూజా కార్యక్రమానికి ఆహ్వానించారు. శాలువాతో సత్కరించిన అనంతరంపూజారి ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎర్రగడ్డ అశోక్, జి ఎల్లప్ప, బి నర్సింలు, సి. నందు, జి పవన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు.

## జీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టిసి ఎన్నికల్లో జాలిగం రాకేష్ ఘన విజయం.. లక్ష్మణ్ శుభాకాంక్షలు

**గౌరవ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో ఎన్నికైన రాకేష్‌కు అభినందనల వెల్లువ**

**కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జీడిమెట్ల డిపో టి జి ఎస్ ఆర్ టి సి ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన జాలిగం రాకేష్‌కు లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల మద్దతుతో అత్యధిక మెజార్టీ సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, రాకేష్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.జీడిమెట్ల డిపోలో జరిగిన ఎన్నికల్లో జాలిగం రాకేష్ గౌరవ అధ్యక్షుడిగా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలపై అవగాహన, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలనే తపన, అందరితో కలిసిమెలిసి పనిచేసే స్వభావం నాయకుడికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్మికులు రాకేష్‌పై విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించడం ఆయనకు లభించిన ప్రజాదరణకునిదర్శనమనిఅభిప్రాయపడ్డారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని జాలిగం రాకేష్‌కు సూచించారు. కార్మికుల గొంతుకగా నిలుస్తూ, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఎన్నికల్లో విజయం సాధించడం ఒక బాధ్యతకు నాంది మాత్రమేనని, కార్మికులు తనపై ఉంచిననమ్మకాన్నినిలబెట్టుకోవడంనిజమైనవిజయమని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతను బలోపేతం చేస్తూ, వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తే మరింత గుర్తింపు లభిస్తుందని తెలిపారు రాకేష్‌కు అభినందనల వెల్లువజీడిమెట్ల డిపో ఎన్నికల్లో జాలిగం రాకేష్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతోఆయనకుపలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో లక్ష్మణ్ ప్రత్యేకంగా అభినందనలుతెలుపుతూ, రాకేష్ నాయకత్వంలోకార్మికులసమస్యలకుపరిష్కారంలభించాలనిఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమం కోసం ఆయన మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగాముందుకుసాగాలనికోరుకున్నారు.కార్మికుల విశ్వాసమే నాయకుడికి బలమని, ఆవిశ్వాసాన్ని గౌరవిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయడమే నిజమైన నాయకత్వమని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# రెడ్‌క్రాస్‌కు తొలి మహిళా ఛైర్‌పర్సన్

**హేమలత ప్యానెల్‌కు 8 స్థానాలు..**

**అమరేందర్ రెడ్డి ప్యానెల్‌కు 7.**

**కీలక పదవులకు ఏకగ్రీవ ఎంపిక.. కొత్త కార్యవర్గంపై సేవాభిమానుల ఆశలు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో నూతన నాయకత్వం కొలువుదీరింది. సుమారు 12 ఏళ్లుగా ఎన్నికలు లేకుండా కొనసాగుతున్న నిర్వహణ వ్యవస్థకు ఈసారి ఎన్నికలతో మార్పు వచ్చింది. ఆదివారం నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికలు జరగ్గా, సోమవారం కీలక పదవుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. సొసైటీ చైర్‌పర్సన్‌గా డాక్టర్ హేమలత ఎన్నికై చరిత్ర సృష్టించారు. నల్గొండ రెడ్‌క్రాస్ సొసైటీకి తొలి మహిళా చైర్‌పర్సన్‌గా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు.

**రెండు ప్యానళ్ల మధ్య హోరాహోరీ పోటీ.**

రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ ఎన్నికల్లో డాక్టర్ హేమలత నేతృత్వంలోని నల్గొండ సేవా సమితి ప్యానెల్, గోలి అమరేందర్ రెడ్డి ప్యానెల్ పోటీ పడ్డాయి. మొత్తం 1,385 30 ఓట్లు ఇన్వాయిడ్ అయ్యాయి. మంది ఓటర్లు ఉండగా, 32 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అక్టోబర్ 11న నిర్వహించిన పోలింగ్‌లో 1,003 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం చేపట్టిన ఓట్ల లెక్కింపులో 15 మంది నిర్వహణ కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.ఫలితాల్లో డాక్టర్ హేమలత నేతృత్వంలోని నల్గొండ సేవా సమితి ప్యానెల్‌కు 8 స్థానాలు దక్కగా, గోలి అమరేందర్ రెడ్డి ప్యానెల్‌కు 7 స్థానాలు లభించాయి. దీంతో రెండు ప్యానళ్ల మధ్య పోటీ ఆసక్తికరంగా సాగింది. ఒక్కో విడత ఓట్ల లెక్కింపు వెలువడుతున్న కొద్దీ అభ్యర్థులు, వారి మద్దతుదారుల్లో ఉత్కంఠ నెలకొంది.

**పది నిమిషాల్లోనే ఏకగ్రీవ ఎంపిక.**

నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికల అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, ట్రెజరర్ తదితర కీలక పదవుల ఎంపికపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. సోమవారం నిర్వహించిన ఈ ప్రక్రియలో నామినేషన్ల దాఖలుకు పది నిమిషాల గడువు కేటాయించారు. ఆయా పదవులకు పోటీగా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. చైర్‌పర్సన్‌గా డాక్టర్ హేమలత, వైస్ చైర్‌పర్సన్‌గా భీమనపల్లి శ్రీకాంత్, ట్రెజరర్‌గా కుంభం జ్యోతి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మంచుకొండ చిన్న బిక్షమయ్య ఎంపికయ్యారు.

**సేవల విస్తరణపై ఆశలు.!**

కొత్త కార్యవర్గం ఏర్పాటుతో నల్గొండ రెడ్‌క్రాస్ సొసైటీలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాయనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. రక్తదాన శిబిరాల నిర్వహణ, రక్తనిధి సేవలు, పేదలకు వైద్య సహాయం, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలను బలోపేతం చేయాల్సిన బాధ్యత కొత్త కమిటీపై ఉంది.ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏర్పడిన నూతన కార్యవర్గం పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ, సభ్యుల సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సేవాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. తొలి మహిళా చైర్‌పర్సన్‌గా డాక్టర్ హేమలత ఎన్నిక కావడం ఈసారి ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది...రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ ప్రేమ్ కుమార్, జిల్లా సహకార అధికారి మమత తెలిపారు. నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికలతో పాటు కీలక పదవుల ఎంపిక ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసినట్లు వెల్లడించారు. నూతన కార్యవర్గం రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించి, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## జాలిగం రాకేష్‌కు ఘన స్వాగతం.. రజక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

బిజీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టిసి ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చిత్తారమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టిసి ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రజక సంఘం గౌరవ అధ్యక్షులు జాలిగం రాకేష్‌కు రజక సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో జాలిగం రాకేష్‌కు రజక సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం చిత్తారమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. జీడిమెట్ల డిపో టి జి ఎస్ ఆర్ టి సి ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సంఘం నాయకులు, ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.రజక సంఘం అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి జాలిగం రాకేష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. ఆయన సాధించిన విజయం రజక సంఘానికి గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ పెద్దలు హరి గౌడ్, బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు శివరాజ్, ప్రధాన కార్యదర్శి సింగారం మల్లేష్‌తో పాటు బాలయ్య, శంకర్, చంటి, బలరాం, యాదగిరి, వీరన్న, యాదగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాక్‌టవర్ జంక్షన్ అభివృద్ధి పనులను వరల్డ్ బ్యాంక్ బృందంతో కలిసి పరిశీలించిన మేయర్







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** నల్గొండ నగర అభివృద్ధిలో భాగంగా ప్రతిపాదించిన క్లాక్‌టవర్ జంక్షన్ అభివృద్ధి ప్రాజెక్టును మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ వరల్డ్ బ్యాంక్ బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్కైవాక్, కమర్షియల్ కాంప్లెక్స్, అర్బన్ ప్లాజా, రీచార్జ్ వెల్స్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. నగర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు.ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, భూసంబంధిత అంశాలు, ప్రజల అభిప్రాయాల సేకరణ, నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై వరల్డ్ బ్యాంక్ బృందం పలు సూచనలు చేసింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అబ్బగోని రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి బి. మనోహర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వి. దిలీప్ భర్గవ, , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవిందుతండాలో గాయత్రి దేవికి భక్తి కానుక.. 10 చీరల విరాళం!

**అమ్మవారి పది రోజుల అలంకరణకు బానోత్ లచ్చిరామ్--బుజ్జి దంపతులు, కుమారుడు అశోక్ ఉదార సమర్పణ**



**కారేపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిపై భక్తిని చాటుకుంటూ గోవిందుతండాకు చెందిన బానోత్ లచ్చిరామ్--బుజ్జి దంపతులు, వారి కుమారుడు అశోక్ శ్రీ గాయత్రి దేవి అమ్మవారి అలంకరణ కోసం 10 చీరలను విరాళంగా అందజేశారు. అమ్మవారి పది రోజుల అలంకరణకు సరిపడా చీరలను సమర్పించి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందుతండాలో కొలువైన శ్రీ గాయత్రి దేవి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ లచ్చిరామ్--బుజ్జి దంపతులు, వారి కుమారుడు అశోక్ అమ్మవారికి 10 చీరలను భక్తిపూర్వకంగా సమర్పించారు. పది రోజుల అలంకరణకు 10 చీరలను విరాళంగా అందించడం అమ్మవారిపై వారి భక్తికి నిదర్శనంగా నిలిచింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి అలంకరణకు సహకరించిన దాతల కుటుంబంపై గ్రామస్థులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బానోత్ లచ్చిరామ్--బుజ్జి దంపతులు, వారి కుమారుడు అశోక్ కుటుంబానికి శ్రీ గాయత్రి దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆ కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గోవిందుతండా అమ్మ భవాని యూత్ సభ్యులు ఆకాంక్షించారు.

## భాషా పండితులు, పీఈటీల అప్‌గ్రేడ్‌కు ఎమ్మెల్యే భరోసా!

**ఉన్నతాధికారులతో చర్చించి అప్‌గ్రేడ్‌కు కృషి చేస్తా.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ**



**కారేపల్లి, అక్టోబర్ 13(లోకల్ గైడ్ న్యూస్ ) :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు) చిరకాలంగా ఎదురుచూస్తున్న అప్‌గ్రేడ్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వినతిపత్రం సమర్పించారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అప్‌గ్రేడ్ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందిస్తూ, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడ్ అంశాన్ని గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రటరీ), కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లి, వారితో పూర్తిస్థాయిలో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి, అప్‌గ్రేడ్‌కు అవసరమైన చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు.

## పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా దుస్తుల పంపిణీ: సర్పంచ్ బొప్పిడి గోపాల్



**కడ్తాల్, అక్టోబర్ 13 - లోకల్ గైడ్ :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులది కీలకపాత్ర అని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తులను సర్పంచ్ గోపాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు కష్టపడి సమాజ అభివృద్ధికి కీలక భూమిక వహిస్తున్నారన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో వారి సేవలు ఎంతో కీలకమన్నారు. వారు ఎండనకా వాననకా రేయింబవళ్లు కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పండుగ సందర్భంగా వారికి దుస్తులు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య, వార్డు సభ్యులు మంజుల, శోభ, బొగురమ్మ, నాయకులు రమేష్, శ్రీనివాస్, కర్నాజి, సాయికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో డిజైన్ థింకింగ్ పై మూడు రోజుల ఎండీపీ

**-సంస్థాగత సవాళ్ల పరిష్కారానికి మానవ కేంద్రీకృత శిక్షణ**

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పతాన్ చేరు, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) లోని వ్యాపార భాగస్వామ్య కేంద్రం (సీబీఈ) ఆధ్వర్యంలో 'సంస్థాగత ఆవిష్కరణ కోసం డిజైన్ థింకింగ్: భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సంస్థల కోసం మానవ-కేంద్రీకృత సమస్య పరిష్కారం' పేరిట మూడు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ)ని నవంబర్ 26 నుంచి 28 వరకు నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమం డిజైన్ థింకింగ్ లోని ఐదు దశలైన సహానుభూతి (ఎంపథైజ్), నిర్వచించడం (డిఫైన్), ఆలోచనలు చేయడం (ఐడియేట్), నమూనా తయారు చేయడం (ప్రోటోటైప్), పరీక్షించడం (టెస్ట్) ద్వారా సంస్థాగత సవాళ్లను పరిష్కరించేందుకు మానవ-కేంద్రీకృత విధానాన్ని నేర్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో సహానుభూతి మ్యాపింగ్, కస్టమర్ జర్నీ మ్యాపింగ్, సమస్యను గుర్తించడం, పున:రూపకల్పన, సృజనాత్మక ఆలోచనలు, వేగవంతమైన నమూనా తయారీ, వినియోగదారు పరీక్ష, ఆవిష్కరణ సంస్కృతి, అంతర్గత వ్యవస్థాపకత, క్యాప్ స్టోన్ టీమ్ ఛాలెంజ్, ఆచరణాత్మక కార్యాలయ అనువర్తనాలు వంటి అంశాలు ఉంటాయి. ఈ కార్యక్రమం ముగిసే నాటికి పాల్గొనేవారు డిజైన్ థింకింగ్ తో సంస్థాగత సవాళ్ల పరిష్కారం, వినియోగదారు, వాటాదారుల అవసరాల అవగాహన, వినూత్న పరిష్కారాల రూపకల్పన, నమూనాల అభివృద్ధి, విభాగాల మధ్య సహకారం, ఆవిష్కరణ ప్రణాళికల రూపకల్పన చేయగలుగుతారు. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, ఏరియా చైర్ డాక్టర్ సుభేందు కుమార్ మిశ్రా, ఆర్గనైజేషనల్ డెవలప్ మెంట్ అండ్ హెచ్ఆర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తపస్ బంథా సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. పేర్ల నమోదు, రుసుము వివరాలకు 96500 89575 ను సంప్రదించాలని లేదా ఎంవఏస్త్రఖఎ.వంబ కు మెయిల్ చేయాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## 5వ వార్డులో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 13, (లోకల్ గైడ్):** దేశవ్యాప్తంగా పారిశుద్ధ్యం పై, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రతను పాటించడంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడమే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం లక్ష్యం దానిలో భాగంగానే చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లోని ఐదో వార్డులో కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త బుట్ట లను పంపిణీ చేశారు. వార్డు లోని ప్రతి కుటుంబానికి తడి, పొడి చెత్త లను వేరుగా స్వీకరించేందుకు రెండు బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొండూరి ధర్మేందర్ గౌడ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకలకు మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం

-పెద్ద చెరువు వద్ద రావణ దహన మహోత్సవానికి రావాలని కోరిన

-మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



**అమీన్‌పూర్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు వద్ద నిర్వహించనున్న రావణ దహన మహోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అమీన్‌పూర్ గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రిని కలిసిన పాండురంగారెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. పెద్ద చెరువు ప్రాంగణంలో తమ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్న దసరా సంబరాలు, రావణ దహన కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు మాజీ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, హరినాథ్, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల అక్టోబర్ 27న ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెగా మ్యూజికల్ ఈవెంట్,సాహితీ కళా సేవా ప్రతిభా పురస్కారాలు-2026

ALURI CULTURAL & SOCIAL ORGANISATION TELANGANA

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెగా మ్యూజికల్ ఈవెంట్ డ సాహితీ కళా సేవా ప్రతిభా పురస్కారాలు - 2026 మరియు ప్రతిభకు పట్టాభిషేకం.. అవార్డుల సంబరాలు.... అన్ని రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేయబడును. జ్ఞాపిక ,మెడల్ మరియు ప్రశంసాపత్రం శాలువాతో సత్కారం అందజేస్తున్న శుభతరుణం. గోల్డెన్ నంది అవార్డులు, సింహ అవార్డులు ఇంటర్నేషనల్ ఇందిరా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఫ్రెండ్‌షిప్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఆలూరి కల్చరల్ �డ సోషల్ ఆర్గనైజేషన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ , రికార్డులు, అవార్డులు,రివార్డులు ప్రముఖులచే అందజేయబడును రిజిస్ట్రేషన్ నెం-638/2002 తేది :27-10-2026 వేదిక : సరేగా మ్యూజికల్ ఈవెంట్స్ (రావీజు) గ్రాండ్ బాంక్వెట్ హాల్ �డ కరవోకే స్టూడియో మినర్వా కాఫీ షాప్ పక్కన, వెస్ట్‌సైడ్, శ్రీ వాసవి శ్రీముఖి కాంప్లెక్స్,హిమాయత్‌నగర్, హైదరాబాద్ మరిన్ని వివరాల కోసం వాట్సాప్ చేయండి:9396610766 ఇంటి పేరు, పేరు, ఊరు, అనుభవం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపి పేరును అసక్తి గలవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకొని సంప్రదించండి. డా.ఆలూరి విల్సన్, అధ్యక్షులు, ఆలూరి కల్చరల్ డ సోషల్ ఆర్గనైజేషన్,తెలంగాణ సెల్-9494861669ఉపాధ్యాయులు డ విద్యా వేత్తలు, కళాకారుడు / ప్రముఖులు జర్నలిస్టులు డ సాంకేతిక నిపుణులు దర్శకులు డ నిర్మాతలు హోటళ్లు డ బ్యాంకింగ్ ఆసుపత్రులు డ వైద్యులు గాయకులు డ రచయితలు నృత్యకారులు / యాంకర్లు కళాకారులు డభాషా సంస్కృతి జానపద కళాకారులు రాజకీయ నాయకులు డ మీడియా ప్రతినిధులు ఫ్యాషన్ డ అందం ఎన్జీవోలు డ సామాజిక కార్యకర్తలు యూట్యూబర్లు డ జంటలురియల్ ఎస్టేట్ డ వ్యాపారం పురోహితులు డ యోగా గురువులు ఈవెంట్‌లు డ సంస్థలురైతులు, కోచింగ్ మరియు అన్ని రకాల కోచింగ్ పరిశ్రమల యజమానులు దరఖాస్తు చేసుకోవొచ్చు.... అవార్డుల కొరకు దరఖాస్తు చేయుటకు చివరి తేది 20-10-2026

## పండుగ వేళ.. ప్రమాదాలకు చెక్!

రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు



**మిడ్జిల్ అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ) :** పండుగ నేపథ్యంలో రహదారి ప్రమాదాలను నివారించడంతో పాటు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా మర్లబాయి తండా నుంచి మిడ్జిల్ మండల కేంద్రం వరకు, పెద్దగుండ్ల తండా నుండి వెల్జాల్ , బుడుగుల గడ్డ తాండ నుండి వెల్జాల్ రోడ్డు వరకు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ రాజునాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో తొలగించారు. రహదారి పక్కన దట్టంగా పెరిగిన చెట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలు చేపట్టారు. పండుగ సమయంలో రాకపోకలు పెరిగే అవకాశం ఉండటంతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యం, రహదారి భద్రతకు ప్రాధాన్యమిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. రహదారులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు .

## కృషి వ్యాధి నిర్మూలన లక్ష్యం.

అక్టోబర్ 22 నుండి నవంబర్ 4 వరకు అవగాహన కార్యక్రమాలు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్.






**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఎల్సిడిసి--2026 కార్యక్రమంనల్గొండ, అక్టోబర్ 13: జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ఎల్ సి డి సి--2026 ( లేపరసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్ ) కార్యక్రమాన్ని అక్టోబరు 22 నుండి నవంబర్ 4 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి, అనుమానిత కేసులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి ఉచితంగా చికిత్స అందించనున్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వైకల్యాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, తమ పరిసరాల్లో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ణవీడనూ, ణఎ.ణవీడనూలు, ౹ాతీశ్రీస్త్రతీఝఎఎవ ౹ాటటఉషెవతీం, వీవసఉఝ్రీ ౹ాటటఉషెవతీం, ఞూమీా, ఞూవీఖ, జనూలు,ౕాచీవీలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సూచించింది. “కుష్టు వ్యాధిని ముందుగానే గుర్తిద్దాం -- వైకల్యాలను నివారిద్దాం -- కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం.”

## కష్టకాలంలో అండగా... సింగరేణి మండల సర్పంచుల ఐక్యత!

భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తోటి సర్పంచ్ కుటుంబానికి పరామర్శ.. ఐకమత్యమే తమ బలమని చాటిన సింగరేణి మండల సర్పంచులు



**కారేపల్లి (సింగరేణి ), అక్టోబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్ ) :** కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, ఆపదలో ఒకరికొకరు అండగా నిలుస్తూ సింగరేణి మండల సర్పంచులు ఐక్యతను చాటుకున్నారు. గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పాటిమీద గుంపు సర్పంచ్ గుగులోత్ సుజాత--సంతోష్ దంపతులను పలువురు సర్పంచులు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

### సర్పంచులంతా ఒక్కటే.. కష్టంలో ఎవరికైనా మేమున్నామనే భరోసా!

సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ చొరవతో నిర్వహించిన ఈ పరామర్శ కార్యక్రమం సర్పంచుల మధ్య ఉన్న ఐక్యతకు, పరస్పర సహకారానికి నిదర్శనంగా నిలిచింది. పదవులు, గ్రామాల సరిహద్దులకు అతీతంగా సర్పంచులంతా ఒక కుటుంబంలా కలిసి ఉండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. తోటి సర్పంచ్ కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతని, ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే పరస్పర సహకారం మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే వీడియో కాల్‌లో పరామర్శ

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వీడియో కాల్ ద్వారా గుగులోత్ సుజాత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే స్వయంగా వచ్చి పరామర్శిస్తానని చెబుతూ ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రతి సర్పంచ్ ఆమె కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు.

### పరామర్శలో పాల్గొన్న సర్పంచులు

ఈ కార్యక్రమంలో సూర్యతండా సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రేగులగూడెం సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి, పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మ వీరభద్రం , గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఐక్యతే బలం.. పరస్పర సహకారమే లక్ష్యం!

తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచిన సింగరేణి మండల సర్పంచులు, ఐకమత్యంతో ముందుకు సాగుతామనే సందేశాన్ని ఇచ్చారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధుల మధ్య సోదరభావానికి, మానవీయ విలువలకు ప్రతీకగా నిలిచింది.

## పేదల జీవితాలకు కొత్త వెలుగు.. డాక్టర్ బాదావత్ రవి సేవా సంకల్పం!

ఖమ్మంలో మిషన్ వాక్ రిహాబిలిటేషన్ సెంటర్ సిద్ధం

నవంబర్‌లో ప్రారంభం.. న్యూరో, ఆర్థో, పీడియాట్రిక్ విభాగాలతో ప్రత్యేక సేవలు



**కారేపల్లి (సింగరేణి ), అక్టోబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్ ) :** పేదలు, దివ్యాంగులు, పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులకు మెరుగైన పునరావాస సేవలు అందించాలనే లక్ష్యంతో మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాదావత్ రవి చేపట్టిన సేవా సంకల్పం కార్యరూపం దాల్చింది. ఖమ్మంలోని కపిల్ భవన్‌లో ఏర్పాటు చేసిన మిషన్ వాక్ రిహాబిలిటేషన్ సెంటర్ నవంబర్‌లో ప్రారంభానికి సిద్ధమైంది.

### మూడు విభాగాలు.. ప్రత్యేక పునరావాస సేవలు!

న్యూరో రిహాబిలిటేషన్: పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్, నరాల సమస్యలతో బాధపడేవారికి నడక, చేతులు--కాళ్ల కదలికలు, కండరాల బలాన్ని మెరుగుపరిచే పునరావాస చికిత్సలు. ఆర్థో రిహాబిలిటేషన్: ఎముకలు, కీళ్ల సమస్యలు, ప్రమాదాలు, శస్త్రచికిత్సల అనంతరం కదలికలు మెరుగుపరుచుకోవడానికి, కండరాల బలాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన ఫిజియోథెరపీ సేవలు. పీడియాట్రిక్ రిహాబిలిటేషన్: ఎదుగుదలలో ఆలస్యం, కూర్చోవడం, నిలబడటం, నడవడంలో ఇబ్బందులున్న చిన్నారులకు శారీరక కదలికలు, సమతుల్యత మెరుగుపరిచే పునరావాస సేవలు.

### గ్రామీణ, గిరిజన ప్రజలకు చేరువలో వైద్యం!

ఇల్లందు, వైరా, సింగరేణి, కారేపల్లి, గార్ల, కామేపల్లి తదితర ప్రాంతాల ప్రజలు పునరావాస చికిత్సల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించడంలో ఈ కేంద్రం కీలకంగా నిలవనుంది. పేదలకు అందుబాటులో వైద్యం.. బాధితులకు ఆత్మవిశ్వాసం.. తిరిగి సాధారణ జీవనానికి చేరేందుకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో డాక్టర్ బాదావత్ రవి చేపట్టిన ఈ ప్రయత్నం ఖమ్మం ప్రాంతంలో వైద్య పునరావాస సేవలకు కొత్త దిశ చూపనుంది.

## నిరుపేద కుటుంబం సొంతింటి కల సాకారం..

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్

**లోకల్ గైడ్ అక్టోబర్ 13 మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డు విరారం తండా లోని నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని,





నూతన గృహంలోకి అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటి కల నెరవేరడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయమని, సొంత ఇంటిలో ఆత్మగౌరవంతో జీవించాలనే పేదల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు- గుగులోత్ వీరుడధరణి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు, పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని అన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని, అది ఒక కుటుంబానికి భరోసా, భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం సొంతింటిలో సంతోషంగా జీవించాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారుఅదేవిధంగా మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, నూతన రహదారులు, మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతూ, ప్రతి కుటుంబంలో ఆనందం నింపేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మాజీ కౌన్సిలర్ భూక్యా శ్రీను,9వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చుక్కవెంకటేష్, నరేష్,9వార్డు మాజీ కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, 31వ వార్డు కౌన్సిలర్ గాడి పెల్లి చరణ్ గౌడ్,కుమార స్వామి, భిక్షం, హరి, , ఉప్పలయ్య, పవన్, రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## భూ రీసర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..



**తల్లాడ : లోకల్ గైడ్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో భూ రీసర్వేను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మంగళవారం ఆ గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును స్థానిక తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేను పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. రైతుల భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సర్వే చేయాలని సూచించారు. మొదట విడతలో భాగంగా లక్ష్మీపురం, కుర్నవల్లి, తెలగారం, బసవాపురం గ్రామాల్లో భూ సర్వే కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.’

## తొలి స్పీకర్ మధుసూదనా చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంజర్ల కృష్ణమూర్తి చారి

ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ నాయకులు



**హైదరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ తొలి స్పీకర్, విశ్వకర్మ ముద్దుబిడ్డ, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి జన్మదినం సందర్భంగా విశ్వకర్మ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మధుసూదనా చారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మధుసూదనా చారి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రజాసేవలో మధుసూదనా చారి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. విశ్వకర్మల ఆత్మగౌరవం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కంజర్ల కృష్ణమూర్తి చారి ఆకాంక్షించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## బీసీ ఏ గ్రూపులో ఇతర కులాలను చేర్చి అత్యంత వెనుకబడిన జాతులకు, కులాలకు అన్యాయం చేయొద్దు.

**తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ప్రభుత్వాలు అనాలోచిత అవగాహన లేని చర్యలకు పాల్పడవద్దని అభివృద్ధి చెందిన కులాలను క్రీం లేయర్ గా గుర్తించబడినటువంటి కులాలను బీసీఏ జాబితాలో చేర్చి ఆ జాబితాలోని కులాలకు అన్యాయం చేయొద్దని ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే బీసీఏ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తగిన విధంగా ఉద్యమించాల్సిన పరిస్థితి వస్తుందని తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బీసీ ఏ గ్రూపులో ఇప్పటికే అనేక కులాలను చేర్చి బీసీఏ గ్రూపులో ఉన్నటువంటి సంచార తెగలకు అర్ధసంచార తెగలకు ఇతర వెనుకబడిన కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు చేర్చాలని, పట్టుదలతో అనేక కులాలు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మరీ ముఖ్యంగా క్రీం లేయర్ కులాలుగా గుర్తించబడినటువంటి కులాలు ముదిరాజు లాంటి కులాలు అన్ని రంగాలలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందిన ఇతర కులాలు బీసీఏ జాబితాలో చేర్చాలని ఉద్యమాలు చేయడం ప్రభుత్వాలకు నివేదికలు ఇవ్వడం అత్యంత శోచనీయం అన్నారు. బీసీఏ జాబితాలో ఉన్నటువంటి అణగారిన కులాలు అత్యంత వెనుకబడిన కులాలు జనసంఖ్య తక్కువగా ఉన్నటువంటి కులాలు అన్ని రంగాలలో వెనుకబడి ఇప్పుడిప్పుడే కొంత సామాజిక స్పృహను పొంది విద్యా ఉద్యోగ రంగాలలో ముందడుగు వేస్తున్నటువంటి కులాలకు మరింత తీవ్ర అన్యాయం చేయడమే తప్ప ఇంకొకటి కాదని తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు అన్నారు .ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంబటి అంజయ్య బొమ్మరబోయిన అంజయ్య యాదగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు యు

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**నిరుపేదలకు వైద్య సేవలు అందించడం గొప్ప విషయం**

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13:** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెల్లగూడ గీతాంజలి సంయుక్త ఆధ్వర్యంలో వంగూరు మండలం మాచనేనిపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య శిబిరాల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో సుమారు 350 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు క్లబ్ ప్రజాసంబంధాల అధికారి పాషా తెలిపారు. వైద్య బృందంలో డాక్టర్ దామోదర్‌రెడ్డి, డాక్టర్ రూపేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మురళీధర్ పోలా, డాక్టర్ ఈ. కృష్ణ పాల్గొని సేవలందించారు. కల్వకుర్తి ఎస్వీఎస్ డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. వెంకటేష్ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఏరియా కోఆర్డినేటర్, మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్‌రెడ్డి, రీజియన్ జోన్ చైర్మన్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎం. చంద్రశేఖర్, జూలూరి లింగయ్య, జూలూరి రమేష్, బండేలా రామచంద్రారెడ్డి, గుజ్జరి నరసింహ, పసుల వెంకట్‌రెడ్డి, బి. లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, మెగా వైద్య శిబిరం చైర్మన్ లయన్ రామ్మోహన్‌రావు, గీతాంజలి లయన్స్ సభ్యులు హరీష్‌రెడ్డి, రాజేందర్ యాదవ్, జంగారెడ్డి, ప్రజాసంబంధాల అధికారి పాషా తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్

**ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ.. అన్నపూర్ణా దేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ, దేవి నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి ఉమ్మడి మూడు డివిజన్ల ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని పూజించే పండుగ, మన సంస్కృతిని చాటే పండుగ మన బతుకమ్మ పండుగ అని ఆయన అన్నారు. నానబియ్యం బతుకమ్మ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే శరన్నవరాత్రులలో మూడో రోజు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. జగన్మాత అన్నపూర్ణా దేవి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవి నవరాత్రుల పర్వదినాలలో అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే సకల శుభాలు కలుగుతాయని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ, బోనాలు వంటి పండుగలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మారబోయిన రవి యాదవ్ ఆకాంక్షించారు.

## ఘనంగా బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి మనవడి మొదటి జన్మదిన వేడుకలు

**-చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. మిరియాల రాఘవరావు**




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** బొల్లంపల్లి సత్య నారాయణ రెడ్డి మనవడి మొదటి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఆదివారం సాయంత్రం స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారి పుట్టినరోజు సందర్భంగా ఫంక్షన్ హాల్‌ను అందంగా అలంకరించారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ప్రత్యేకంగా ఆశీర్వదించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఎదగాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారి తల్లిదండ్రులకు, తాతామలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆహ్వానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, బొల్లంపల్లి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ నగర్ మాజీ సర్పంచ్ రాంమోహన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి...

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు రూ. 4.26 కోట్లు మంజూరు**

**కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌పై చర్చలు**






నేలకొండపల్లి, అక్టోబర్ -13: లోకల్ గైడ్ : జిల్లాలోని నేలకొండపల్లిలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణపై బౌద్ధ బిక్షువుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేలకొండపల్లి తెలంగాణలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని తెలిపారు. నేలకొండపల్లి లో గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు. పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయని, ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతోపాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు. కేవలం ఒక భవన నిర్మాణంలా కాకుండా, బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా, దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు.

జీవనంలో మోహాలు, మాయలు వీడి, గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని, అటువంటి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని టాప్-3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు. రూ. 1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం, సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు అన్నారు. పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేపట్టనున్నట్లు హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ తెలిపారు.కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై ఆసక్తి వ్యక్తం చేశారు.

నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై కార్యక్రమంలో ప్రత్యేక చర్చలు జరిగాయి. ఇట్టి చర్చల్లో హెరిటేజ్ తెలంగాణ శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు, పర్యాటక రంగ నిపుణులు, కన్సల్టెంట్లతోపాటు ఆంజనేయ రెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సలహాలు, సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై చర్చించారు. ఈ ప్రణాళికలో మహాస్తూపం పరిరక్షణ, బౌద్ధ విహారాల పునరుద్ధరణ, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, సందర్శకుల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, బౌద్ధ చరిత్రను వివరించే సమాచార వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ పివి. శ్రీనివాస రావు, హెరిటేజ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్లు డా. పి. నాగరాజు, ఎన్. నరసింగ్, సూపరింటెండెంట్ ఎ. రాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి రవి బాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, హైదరాబాద్ ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డా. ఇ. శివనాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, పురావస్తు పరిశోధకులు, పర్యాటక రంగ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు.. ప్రజల సొమ్ముకు భరోసా ఏది

**నకిలీ సందేశాలతో బ్యాంకు ఖాతాలకు గండి..**

**బాధితులకు సత్వర న్యాయం, నగదు రికవరీలో పారదర్శకతే కీలకం**

**సంపాదకీయం: వనం రామకృష్ణ,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిజిటల్ చెల్లింపులు నేడు సామాన్యుడి జీవితంలో భాగమయ్యాయి. కూరగాయల కొనుగోలు నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపు వరకు, ఇంటి అద్దె నుంచి విద్యా ఫీజుల వరకు అనేక లావాదేవీలు స్మార్ట్‌ఫోన్‌తోనే పూర్తవుతున్నాయి. సాంకేతికత అందించిన ఈ సౌకర్యం సమయాన్ని ఆదా చేస్తున్నప్పటికీ, మరోవైపు సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను కల్పిస్తోంది. నకిలీ వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకులు, ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే మోసపూరిత ప్రకటనలు, బ్యాంకు అధికారులమంటూ చేసే ఫోన్ కాల్స్ ద్వారా ప్రజల కష్టార్జితం క్షణాల్లో దోపిడీకి గురవుతోంది. ఈ నేపథ్యంలో డిజిటల్ లావాదేవీల భద్రత, బాధితులకు సత్వర సహాయం, సంబంధిత సంస్థల జవాబుదారీతనం కీలకంగా మారాయి.

### మోసాలకు కొత్త రూపాలు

సైబర్ నేరగాళ్లు ప్రజల భయం, అత్యాశ, అత్యవసర పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. విద్యుత్ కనెక్షన్ నిలిపివేస్తామని, బ్యాంకు ఖాతా స్తంభింపజేస్తామని, ప్రభుత్వ పథకం కింద నగదు జమ చేస్తామని నమ్మించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారు. మరికొందరు బ్యాంకు సిబ్బంది, పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ బాధితులను వలలో వేస్తున్నారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వివరాలు చెప్పడం, తెలియని లింకులను తెరవడం, అనధికారిక యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం వంటి చర్యలు ఆర్థిక నష్టానికి దారితీస్తున్నాయి. ఈ మోసాల పద్ధతులు నిరంతరం మారుతున్నాయి. నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ కొత్త ఎత్తుగడలతో ముందుకొస్తున్నారు. అందువల్ల ప్రజల్లో అవగాహన పెంచడం ఎంత ముఖ్యమో, మోసం జరిగిన వెంటనే స్పందించే వ్యవస్థను బలోపేతం చేయడం కూడా అంతే ముఖ్యం.

### బాధితులనే నిందించడం పరిష్కారం కాదు

సైబర్ మోసాలను అరికట్టడంలో వ్యక్తిగత అప్రమత్తతకు ప్రాధాన్యం ఉంది. అయితే ప్రతి ఘటనలోనూ బాధితుల నిర్లక్ష్యమే కారణమని తేల్చేయడం సరికాదు. చదువుకున్నవారు, ఉద్యోగులు, వ్యాపారులు సైతం మోసాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. నేరగాళ్లు నకిలీ గుర్తింపులు, నమ్మదగినట్టుగా కనిపించే సందేశాలు, మానసిక ఒత్తిడిని ఉపయోగించుకుంటున్నారు. మోసానికి గురైన వ్యక్తి ఆర్థిక నష్టంతోపాటు మానసిక ఆందోళననూ ఎదుర్కొంటాడు. అలాంటి సమయంలో అతడికి నిందలు కాదు, తక్షణ సహాయం అవసరం. ఫిర్యాదు స్వీకరణ నుంచి బ్యాంకు ఖాతాల గుర్తింపు, అనుమానాస్పద లావాదేవీల పరిశీలన, దర్యాప్తు వరకు ప్రతి దశలోనూ సమర్థవంతమైన స్పందన ఉండాలి. అదే సమయంలో ప్రజలు తమ బ్యాంకు వివరాలను భద్రంగా ఉంచుకోవడం, అనుమానాస్పద సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం వంటి జాగ్రత్తలను అలవర్చుకోవాలి.

### సైబర్ మోసంలో ప్రతి నిమిషం కీలకం

ఆర్థిక సైబర్ మోసం జరిగినప్పుడు ఆలస్యం బాధితుడి నష్టాన్ని పెంచవచ్చు. నేరగాళ్లు దొంగిలించిన మొత్తాన్ని అనేక ఖాతాలకు బదిలీ చేసే అవకాశం ఉన్నందున, వెంటనే ఫిర్యాదు చేయడం, సంబంధిత బ్యాంకులకు సమాచారం అందించడం అత్యవసరం. సకాలంలో స్పందిస్తే కొంత మొత్తాన్ని నిలిపివేసే అవకాశం ఉంటుంది. అయితే ఖాతాలో నగదును నిలిపివేయడం, ఆ మొత్తాన్ని బాధితుడికి తిరిగి అందించడం ఒకటే కాదు. నగదు తిరిగి పొందే ప్రక్రియలో దర్యాప్తు, సంబంధిత చట్టపరమైన విధానాలు కీలకంగా ఉంటాయి. అందుకే తెలంగాణలో సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన తర్వాత సంబంధిత సంస్థలు ఎంత వేగంగా స్పందిస్తున్నాయి? అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి ఎంత సమయం పడుతోంది? బ్యాంకులు, పోలీసు శాఖ, చెల్లింపు సంస్థల మధ్య సమాచార మార్పిడి ఎంత సమర్థవంతంగా జరుగుతోంది? ఈ ప్రశ్నలకు అధికారిక సమాచారం ద్వారా సమాధానాలు లభించాలి.

### గణాంకాలు వెల్లడిస్తేనే జవాబుదారీతనం

సైబర్ నేరాల తీవ్రతను అంచనా వేయడానికి కేసుల సంఖ్య ఒక్కటే సరిపోదు. తెలంగాణలో నమోదైన ఫిర్యాదులు ఎన్ని? వాటిలో ఎన్ని ఎఫ్ఐఆర్‌లుగా మారాయి? ఎన్ని కేసులను ఛేదించారు? బాధితులు కోల్పోయిన మొత్తం ఎంత? అందులో ఎంత నగదును నిలిపివేశారు? ఎంత మొత్తాన్ని బాధితులకు తిరిగి అందించారు? ఇంకా ఎంత మొత్తం రికవరీ కావాల్సి ఉంది? జిల్లాలవారీగా ఈ వివరాలను వెల్లడిస్తే సమస్య తీవ్రత, దర్యాప్తు సామర్థ్యం, పరిష్కారంలో ఉన్న లోపాలపై స్పష్టత వస్తుంది.అయితే ఈ గణాంకాలను అధికారికంగా సేకరించి, ధ్రువీకరించిన తర్వాతే ప్రచురించాలి. నిలిపివేసిన నగదును పూర్తిగా రికవరీ చేసిన మొత్తంగా చూపించడం తగదు. ఫిర్యాదులు, నమోదైన కేసులు, ఛేదించిన కేసులు, నిలిపివేసిన నగదు, తిరిగి అందించిన మొత్తం వేర్వేరు వివరాలు. వీటిని కలిపి చూపితే ప్రజలకు వాస్తవ పరిస్థితి అర్థం కాదు. అందువల్ల సంబంధిత శాఖలు నిర్వచనాలతో కూడిన గణాంకాలను క్రమం తప్పకుండా ప్రకటించాలి. రికవరీ కాని కేసుల్లో ఎదురవుతున్న అడ్డంకులను కూడా వివరించాలి.

### అవగాహనతోపాటు వ్యవస్థాగత చర్యలు

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను పట్టణాలకే పరిమితం చేయకూడదు. గ్రామ పంచాయతీలు, పట్టణ వార్డులు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించాలి. ముఖ్యంగా వృద్ధులు, డిజిటల్ చెల్లింపులపై తక్కువ అవగాహన ఉన్నవారికి సులభమైన భాషలో సూచనలు అందించాలి. నకిలీ ప్రభుత్వ సందేశాలు వ్యాప్తి చెందినప్పుడు సంబంధిత శాఖలు వెంటనే స్పష్టీకరణలు ఇవ్వాలి. బ్యాంకులు అనుమానాస్పద లావాదేవీలపై హెచ్చరికలు పంపడంతోపాటు, ఫిర్యాదుల పరిష్కారానికి సులభమైన మార్గాలను అందుబాటులో ఉంచాలి.ఆర్థిక సైబర్ మోసానికి గురైనవారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలి. కేంద్ర ప్రభుత్వ అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. లావాదేవీల వివరాలు, సందేశాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఆధారాలను భద్రపరచుకోవాలి. ఈ సమాచారంతో దర్యాప్తు ప్రక్రియకు సహకరించవచ్చు.

### డిజిటల్ విశ్వాసానికి పరీక్ష

డిజిటల్ లావాదేవీల విజయానికి సాంకేతిక సౌకర్యాలు మాత్రమే సరిపోవు. వాటిని ఉపయోగించే ప్రజల సొమ్ముకు తగిన రక్షణ లభిస్తుందన్న విశ్వాసం కూడా అవసరం. మోసానికి గురైనప్పుడు బాధితుడికి ఎంత వేగంగా సహాయం అందింది? ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? పోగొట్టుకున్న మొత్తంలో ఎంత తిరిగి వచ్చింది? ఈ ప్రశ్నలకు సమాధానాలే వ్యవస్థ పనితీరుకు అసలైన కొలమానాలు.తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ, బ్యాంకులు, చెల్లింపు సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ఫిర్యాదుల పరిష్కారాన్ని మెరుగుపరచాలి. ప్రజలకు అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యతలో ఒక భాగం మాత్రమే. నేరాలను గుర్తించడం, నిధుల బదిలీని అడ్డుకునే చర్యలు తీసుకోవడం, దర్యాప్తును వేగవంతం చేయడం, బాధితులకు చట్టబద్ధంగా నగదు తిరిగి అందేలా సహకరించడం కూడా అంతే ముఖ్యం.సైబర్ నేరగాళ్ల ఎత్తుగడలు మారుతున్నప్పుడు వాటిని ఎదుర్కొనే వ్యవస్థ కూడా నిరంతరం మెరుగుపడాలి. ప్రజల అప్రమత్తతకు సంస్థల జవాబుదారీతనం తోడైనప్పుడే డిజిటల్ లావాదేవీలపై విశ్వాసం బలపడుతుంది. ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించడం కేవలం వ్యక్తిగత జాగ్రత్తలతో ముగిసే అంశం కాదు; అది ప్రభుత్వ యంత్రాంగం, బ్యాంకింగ్ వ్యవస్థ, పోలీసు శాఖల సమష్టి బాధ్యత. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించినప్పుడే సురక్షిత డిజిటల్ తెలంగాణ లక్ష్యం సాకారమవుతుంది.

# ఆకుతోటపల్లి సమస్యలపై జాయింట్ కమిటీ ఏర్పాటు

క్రషర్ నిర్మాణం, అక్రమ మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు



**17 రోజులుగా గ్రామస్థుల రిలే నిరాహార దీక్షలోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13 :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పరిధిలో క్రషర్ ప్లాంట్ నిర్మాణం, అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామస్థులు చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక సమర్పించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 302లో నిర్మిస్తున్న క్రషర్ ప్లాంట్‌కు గ్రామపంచాయతీ అనుమతులు తీసుకున్నారా లేదా అనే అంశంపై విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతున్నారనే ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సర్వే నంబర్ 304లోని ఇర్లబండ గుట్టపై గత కొద్దిరోజులుగా మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపినట్లు గ్రామస్థులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. 17 రోజులుగా రిలే నిరాహార దీక్ష తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆకుతోటపల్లి గ్రామస్థులు 17 రోజులుగా శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. క్రషర్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన అనుమతులపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మట్టి తవ్వకాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే, శాంతియుతంగా కొనసాగిస్తున్న తమ నిరసనను పోలీసు శాఖ అడ్డుకోవడం, దీక్షను భగ్నం చేసేందుకు ప్రయత్నించడం వంటి పరిణామాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ అంశంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించినట్లు పేర్కొన్నారు. గ్రామస్థుల ఫిర్యాదులపై ఆర్‌డీఓ, ఆమనగల్లు తహసీల్దార్, గనుల శాఖ ఏడీ, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి చెందిన అధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపాతి అమరేష్‌రెడ్డి, బర్ల వెంకటయ్య, వట్టికోట కృష్ణ, వార్డు సభ్యుడు కంబాలపల్లి బాలు, షేక్ సాజిద్, శ్రీపాతి శశిధర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు హాజీపాషా తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## తారానగర్ లో దేవి శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్ లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తారానగర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. దసరా నవరాత్రులు శక్తికి, భక్తికి ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలంతా ఐక్యతతో, ఆనందోత్సాహాలతో పండుగను చేసుకోవాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహించుకునేలా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాంచందర్, గోపి, కవిత, నరేందర్ బల్ల, ప్రవీణ్, అజయ్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి**

**రీసర్వేలో తప్పులకు తావులేకుండా పారదర్శకంగా భూ వివరాల నమోదు**




**ఖమ్మం, అక్టోబర్ -13: లోకల్ గైడ్ :** జిల్లాలో భూముల రీసర్వే పనులను పకడ్బందీగా, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెనుబల్లి మండలం తుమ్మలపల్లి రెవెన్యూ గ్రామం, కల్లూరు మండలం రఘునాధగూడెం రెవెన్యూ గ్రామం, తల్లాడ మండలం లక్ష్మీపురం రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో సర్వే పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. భూములకు సంబంధించిన వివరాలపై అభ్యంతరాలు లేదా సందేహాలు వ్యక్తమైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు రీసర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రోజువారీ పురోగతిని సమీక్షించాలని, పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట తల్లాడ, పెనుబల్లి, కల్లూరు తహాశీల్దార్లు కె. కరుణాకర్ రెడ్డి, జి. వీరభద్ర నాయక్, కె. బ్రహ్మేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**3.5 కిలోల బరువున్న రొమ్ము గడ్డ తొలగించిన డాక్టర్లు**




**నారాయణపేట, అక్టోబర్ 13:** నారాయణపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళవారం డాక్టర్లు అరుదైన శాస్త్ర చికిత్స విజ యవంతంగా నిర్వహించా రు. అరుదైన ఫిలోడ్స్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. గురుమిత్కాల్ గ్రామానికి చెందిన శంకరమ్మ గత ఎనిమిది సంవత్సరాలుగా కుడివైపు రొమ్ములో గడ్డతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఆమె నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని సందర్శించగా, వైద్యులు పరీక్షించి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చుకున్నా రు. మంగళవారం ఉదయం జనరల్ సర్జరీ విభాగం వైద్య బృందం ఆమెకు విజ యవంతంగా శస్త్రచికిత్స నిర్వహించింది. ఈ శస్త్ర చికిత్సలో 3.50 కిలోల బరువున్న గడ్డను తొలగిం చి, తదుపరి పరీక్షల నిమి త్తం బయాప్సీ పరీక్షకు పంపించారు. పరీక్షల ఫలి తాల ఆధారంగా గడ్డ స్వభా వాన్ని నిర్ధారించనున్నారు. ఈ శస్త్రచికిత్సలో జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ఆదిత్య డాక్టర్ వినీల డాక్టర్ రత్న, డాక్టర్ రహీం, డాక్టర్ వివేక్ పాల్గొన్నారు. అనస్థీషియా విభాగం నుంచి డాక్టర్ నీలవర్ణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సాయికుమార్ సేవలందించారు. స్టాఫ్ నర్సులు ప్రవళిక, స్వప్న, కిరణ్, గోపి శస్త్రచికిత్సకు సహకరించారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్ మాట్లా డుతూ, నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుప త్రిలో అనుభవజ్ఞులైన వైద్య బృందం సమన్వయంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడం పట్ల వైద్య బృందా న్ని అభినందించారు.

## మాగనూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా పుంజానూరు సురేష్



**మాగనూర్ అక్టోబర్ 13:** మాగనూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా పుంజ నూరు సురేష్ (ఆంధ్ర ప్రభ)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు గౌరవ అధ్యక్షులుగా లక్ష్మణ్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రధాన కార్యద ర్శి బాలరాజ్ కార్యదర్శి గా కథలప్ప కోశాధికారి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు నరేష్ శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. విలేకరులకు ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డుల కోసం ఐక్యంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని విలేకరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 13 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 15-10-2026 (గురువారం) రోజున ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో గల రూమ్ నెంబర్ 121, జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం, కామారెడ్డి నందు ఈ జాబ్ మేళా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో , స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్, కామారెడ్డి సంస్థలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఖాళీల వివరాలు: చేరియాల్ బ్రాంచ్ -- 10 రామాయంపేట బ్రాంచ్ -- 10 మాచారెడ్డి బ్రాంచ్ -- 5 పోస్టు: ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (లోన్ డిస్బర్స్‌మెంట్ ఓ కలెక్షన్) విద్యార్హత: 10వ తరగతి నుండి ఏదైనా డిగ్రీ వరకు వయస్సు: 18 నుండి 30 సంవత్సరాలు జీతం: నెలకు రూ. 15,000/- ఇన్సెంటివ్స్ ఇతర సౌకర్యాలు: పెట్రోల్ అలవెన్స్, వసతి , భోజన సదుపాయం నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ యన కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు 2 సెట్ల బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8985612908, 6305743423జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

## గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్**

**చర్ల సీహెచ్‌సీకి రూ.5.60 లక్షలు, ములకలపాడు పీహెచ్‌సీకి రూ.70 వేల విలువైన వైద్య పరికరాలు**





**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** గిరిజన, గిరిజనేతర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఐటీడీఏ నిధులతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి (సీహెచ్‌సీ) రూ. 5.60 లక్షల విలువైన వైద్య పరికరాలు, దుమ్ముగూడెం మండలం ములకలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) రూ. 70 వేల విలువైన వైద్య పరికరాలను అందించినట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. మంగళవారం చర్ల సీహెచ్‌సీలో ఆసుపత్రి పర్యవేక్షకుడు సాయి వర్ధన్‌కు పరీక్షల పడకలు, పరీక్షల కోసం ఫోకస్ లైట్లు, ఆక్సిజన్ సిలిండర్లు, ప్రసూతి గదికి ఎయిర్ కండిషనర్ తదితర వైద్య పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అందుబాటులోకి వచ్చిన పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్లు ప్రారంభం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్తామని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడంతో పాటు త్వరలో రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం మండలం ములకలపాడు పీహెచ్‌సీకి రూ. 70 వేల విలువైన వైద్య పరికరాలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి.రాహుల్ అందజేశారు. ఐదు రకాల వైద్య పరికరాలతో పాటు ప్రసూతి సంబంధిత కిట్, బరువు కొలిచే యంత్రం, రక్తపోటు పరీక్షించే యంత్రాన్ని పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రుక్మాకర్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన వైద్య పరికరాలను అందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైదులు, డీసీహెచ్ రవిబాబు, ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్ధ సంస్థలను బజారుకిడుస్తున్న ఇండి కూటమి

**కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్**



**నారాయణపేట అక్టోబర్ 13 :** ప్రతి ఎన్నికల్లో ఓటమి చెందుతున్న కాంగ్రెస్ ఇండి కూటమి రాజ్యాంగ బద్ధ సంస్థలపై దాడులు నిర్వహిస్తున్నాయి అని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారం అందని వద్రాక్షగా మిగలడంతో అక్కసుతో పార్లమెంట్ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ విచ్చిన్నకర శక్తులతో కలిసి ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు.

**సుప్రీంకోర్టు అంటే కూడా**

**రాహుల్ గాంధీరేవంత్ రెడ్డి**

ఎంపీగా ఎన్నికైనప్పటికీ రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిపక్వత రాలేదని విమర్శించారు. నిన్నటి ఎస్ ఐ ఆర్ వ్యతి రేక ర్యాలీసుప్రీం కోర్టు వైపు వెళ్లడం తెలియజేస్తుంటే, ఆయనకంటే ఎక్కువ అనుభవం ఉన్న కాంగ్రెస్ ముఖ్య మంత్రులు రేవంత్ రెడ్డి డీకే శివకుమార్ రాహుల్ గాంధీ తోక పట్టుకొని సుప్రీంకోర్టుకు వెళ్లడం చూస్తుంటే వారి రాజకీయ అనుభవం ఎక్కడ పోయిందో అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి కోతి పనులు చేసే రాహుల్ గాంధీ తన తప్పు డు వ్యాఖ్యానాలపై తప్పుడు పద్ధతులపై సుప్రీంకోర్టు చేత గతంలో అనేకసార్లు మొట్టికాయలు తిన్న సంగతి ఇంకా ప్రజానీకం మరువలేదన్నారు.

అయినప్పటికీ విదేశీ నిధుల చేత భారత దేశాన్ని కబలించే సోరోస్ నిధుల చేత డీప్ సేథ్ శక్తుల చేత నడిపించబడుతున్న ఓటు చోరీ" వ్యతిరేక ఆందోళన గురించి సుప్రీం కోర్టు ఇప్ప టికే చాలా స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడిం చిందనీ తెలిపారు. మామూలు వ్యక్తిని మొద లుకొని ప్రతిపక్ష నాయకుని వరకు ప్రతి ఒక్కరికి కోర్టు తలుపులు తెరిచే ఉంటా యని కోర్టు పద్ధతి ప్రకార మే రావాలని సూచించిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో భారత న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉంచి పిటిషన్ ల ద్వారా ఈ సమస్య పరిష్క రించుకోవాలన్న ధ్యాస లేదా అని అన్నారు. ప్రజాభి మానం కోల్పోయిన తరునా ఇండికూటమి నాయకుల ప్రవర్తన ముందే కోతి ఆపై కల్లు తాగింది అన్న చందాన మారిందనీ విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ వ్యతిరేకంగా ఆందోళన చేస్తే వారికి ఒరిగేదేమి ఉండదనీ తెలిపారు. ఇండి కూటమి సి జే ఐ చెప్పిన విధంగా కోర్టు కు వెళ్లాలని, సుప్రీం కోర్టుకు ర్యాలీలు తీసుకు వెళ్లడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి పొర పాటు చేసినందుకు ఇండి కూటమి కూటమి నాయకు లందరూ సుప్రీంకోర్టుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట అక్టోబర్ 13:** ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో విధి నిర్వహణలో ప్రాణాలర్పిం చిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పిం చనున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయం తి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవ మైన అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుం టూ వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించ డాం జరుగుతుదన్నారు. కార్యక్రమాల్లో భాగంగా

ఓపెన్ హౌస్ కార్యక్రమాలు:

పోలీసుల విధులు, త్యాగాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల రక్షణలో పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

రక్తదాన శిబిరాలు:

పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది.

ర్యాలీలు: పోలీస్ అురవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది. కొవ్వొత్తుల ర్యాలీలు: అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి వారికి నివాళులర్పించడం జరుగుతుంది. అమరవీరుల కుటుంబాలకు పరామర్శ: పోలీస్ అమరవీరుల కుటుంబాల వద్దకు వెళ్లి, దేశం మరియు ప్రజల రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకుం టూ నివాళులర్పించడం జరుగుతుంది.

వ్యాసరచన పోటీలు..(తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో..) కేటగిరి - 1ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని విద్యార్థుల కోసం. 1. సైబర్ నేరాల నివారణలో పోలీసుల - పౌరుల పాత్ర. 2. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర....విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు. కేటగిరి -2 డిగ్రీ మరియు ఆపై చదువుతున్న విద్యార్థుల కోసం 1. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర. 2. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర. పోలీస్ అధికారులకు..కేటగిరి - 1 కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు.. 1. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు. 2. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర - సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవటం ఎలా. కేటగిరి - 2 ఎస్.ఐ మరియు పై స్థాయి అధికారులు.. 1. పౌరుల మన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి. 2. నెలస్థాయి పోలీసు వ్యవస్థ బలోపేతం చేయడం ఎలా. ఈవ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు. షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు: జిల్లా పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలను రూపొందించవచ్చు. షార్ట్ వీడియోలు మూడు నిమిషాలకు మించకుండా రూపొందించాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు, వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 23వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలి. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా ముగిసిన అండర్ 14 కుస్తీ పోటీలు

**ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన పాలమూరు**

**జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి**

**డి ఈ ఓ గోవిందరాజు**




**నారాయణపేట అక్టోబర్ 13:** గత మూడు రోజులుగా నారాయణపేట జిల్లా దామరదిద్ద మండలం కానుకుర్తి గ్రామ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో అండర్ 14 లెవెల్ రెజ్లింగ్ పోటీలో ముగిసా యి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన డి ఈ ఓ గోవింద రాజు, పాఠ శాల ప్రధానోపా ధ్యాయురాలు అన్నపూర్ణ అధ్యక్షతన కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి మంచిపేరు తీసుకొని రావాలి అని అన్నారు. నారాయణపేట జిల్లా చదువులతో పాటు ఆటలలో చాలా ముందు ఉన్నాము,జిల్లా కలెక్టర్ ప్రోద్బలంతో జిల్లాలో రెజ్లింగ్ కు ప్రత్యేక కోచింగ్ నిర్వహిస్తున్నామని, రెజ్లింగ్ ఆటలో పాలమూరు జిల్లా తరుపున నారాయణపేట జిల్లా క్రీడాకారులు నాలుగు గోల్డ్,నాలుగు సిల్వర్ మెడల్స్ సాధించి మన జిల్లా పేరు నిలబెట్టారు అని అన్నారు. అండర్ 14 రెజ్లిం గ్ లో 20 కేటగిరీలో పోటీ లు నిర్వహించారు ఇందు లో విజయం సాధించిన వారు ఈనెల 30నుండి న్యూఢిల్లీ త్యాగరాజు స్టేడి యంలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటా రని నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తెలిపారు. పోటీలో విజేత లకు మెడల్స్ మరియు బహుమతులను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కానుకుర్తి గ్రామ సర్పంచు ఎన్ నారాయ ణ,ఉప సర్పంచ్ యశోద, దామరదిద్ద సింగిల్ విండో చైర్మన్ఈదప్ప,నారాయణపేట మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ సదాశివరెడ్డి, మండల విద్యాశాఖ అధి కారి సురేష్,విద్యాశాఖ కార్యాలయ అధికారులు నాగార్జున రెడ్డి,విద్యాసా గర్, యాదయ్య,సంగీత లు,ఎస్ జి ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సెక్రటరీ వేణుగోపాల్,రెజ్లింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిములు,మండలం లోని సర్పంచులు,వ్యాయమ ఉపాధ్యాయులు వెంకట ప్ప, రామకృష్ణ రెడ్డి,బాల రాజ్ గౌడ్,రవి కుమార్, నెల్సన్,సాయినాథ్,బీరప్ప,నర్సింహారెడ్డి,బాలరాజు,నర్సింహారెడ్డి,కోచ్ శ్రీనివాస్, రాజేష్, బస్వరాజు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు కాను కుర్తి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఘనంగా అడ్వకేట్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రశాంత్ నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అడ్వకేట్ దాసోజి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్ బోటిక్ ప్రొప్రైటర్ కుషాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రశాంత్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం, కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్న అడ్వకేట్ శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. ఆయన మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి, నేతాజీనగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, మూలాన, చంద్రశేఖర్, అశోక్, సంతోష్, అభిమానులు, కాలనీవాసులు పాల్గొని అడ్వకేట్ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తనలక్ష్యం

-ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.

మైలార్దేవ్ పల్లి డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన.





రాజేంద్ర నగర్, అక్టోబర్ 13, ( లోకల్ గైడ్ ): ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో రూ. 178.10 లక్షలతో సీసీ రోడ్లు, రూ 67 లక్ష లతో టి ఎన్ జీ ఓ స్ కాలనీ లో పార్క్ అభివృద్ధి పనులకు జీ హెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగల అధికారులు సమన్వయముతో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలన్నారు. ప్రజల రవాణా సౌకర్యం కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సుమారు రూ. 178.10 లక్షల అంచనా వ్యయంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, డిప్యుటీ కమీషనర్ మల్లయ్య, ఇంజనీరింగ్ అధికారులు కాటేదాన్ మైలార్ధోపల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్. ధనుంజయ్, టీ.ప్రేమ్ గౌడ్, అడిగే అర్జున్, సరికొండ వెంకటేష్, మాసున వెంకటేష్, మహేష్ గౌడ్, బస శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, గట్టయ్య, బొల్లా వెంకటేష్, సుధాకర్, మధుకర్, సోమ శ్రీనివాస్, ఉదయ్ కుమార్, సాయి రెడ్డి, కొండల్ శ్రీకాంత్, ఎల్లప్ప, శేఖర్, నాని, రాజు, అర్థం. లక్ష్మయ్య బండారి యాదగిరి, గోపి, అనంతం గౌడ్, స్వామి గౌడ్, బాబురావు మహేష్ ఏసు సన్నావుల భాయ్ ఖలీల్ అతావుల భాయ్ గోవింద్ ప్రశాంత్ గౌడ్ సుందర్ విజయ్ పవన్ వెంకటేష్ అమ్రేష్పాల్ కుమార్ మార్కండేయ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్ సర్కిల్‌లో సీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

రూ.4.95 కోట్ల అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎంసీ కమిషనర్..జి శ్రీజన





**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్‌లో ఉదయం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. జోనల్ కమిషనర్, అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్‌తో కలిసి మొత్తం రూ.4.95 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాకతీయ నగర్‌లోని మహిళా భవన్ కమ్యూనిటీ హాల్, బీహెచ్ఈఎల్ మెట్రో ప్రాంతం, నరేంద్ర కాలనీ-దుర్గ ప్రాంత మార్గంలో చేపడుతున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. అలాగే బీరంగూడ, శ్రీ వాణి నగర్ ప్రాంతాలలో సీసీ రోడ్ల పనుల పురోగతిని సమీక్షించారు. సన్ సే ఓపెన్-చేసిన ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ రోడ్డులో చేపడుతున్న ఫుట్‌పాత్, సెంట్రల్ మీడియన్ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో స్థానిక ప్రజలు, అర్బన్బ్యా ప్రతినిధులతో మాట్లాడి జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక అవసరాలు, సమస్యలపై ఆరా తీశారు. అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు కంటే ముందే పూర్తి చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అంశాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## రాఖీ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 17 లో దుర్గామాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** శ్రీ శ్రీ దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణమదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మంగళవారం రాకీల్స్ కాలనీ రోడ్ నెంబర్ 17 లో అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని ప్రసాదించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి శివరామిరెడ్డి ,సిఐ ఆదిరెడ్డి ,ఎస్ఐలు, పోలీస్ విభాగము అలాగే రాజకీయ నాయకులు హాజరైనారు వర్షాలు పడి రైతులు బాగా పంటలు పండించి ప్రజలందరూ కూడా ఆనందంతో సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో నిర్వహ్యేక జేసీస్ చైర్మన్ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి రవి వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి గౌరవాధ్యక్షులు గోవర్ధన చారి మరి యాదయ్య సీతారాములు ఉపాధ్యక్షులు సల్ల శ్రీనివాస ప్రధాన కార్యదర్శి సైదిరెడ్డి చారి గోపాల్ రెడ్డి రమేష్ స్వామి రవి గోపి పవన్ నవీను శ్రీకాంత్ రాజు సుదర్శన్ సైదులు శివ మాల్యాద్రి పరమేశు సుధాకర్ రాకిల్స్ కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాపార సంస్థల్లో రెండు చెత్త బిన్ను తప్పనిసరి

శానిటేషన్ ఇన్‌చార్జి లచ్చి రామ్



**గండిపేట్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ పరిధిలోని 126వ వార్డులో మంగళవారం జన్వాడ, మిర్జాగూడ గ్రామాల్లో "నో బిన్ -- నో ట్రేడ్" కార్యక్రమంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. నార్సింగి సర్కిల్ శానిటేషన్ ఇన్‌చార్జి లచ్చి రామ్ ఈ కార్యక్రమంలో పాల్గొని చెత్త నిర్వహణపై వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లచ్చి రామ్ మాట్లాడుతూ.. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక చెత్త బిన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడటంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ, ప్రణాళికలు సిద్ధం చేయండి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

తాగునీరు, పశుగ్రాసం, రబీ సాగు, ప్రత్యామ్నాయ ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించాలి.

15 రోజుల్లో గ్రామస్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి.

అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి -- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మండల, గ్రామస్థాయిలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరం నుంచి వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పశుసంవర్థక, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల వల్ల తలెత్తే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న తొమ్మిది నెలలపాటు తాగునీటి సరఫరా, పశువులకు నీరు-పశుగ్రాసం, రబీ పంటల సాగు, గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన అనే నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాల లభ్యత తగ్గే అవకాశముందని, అందువల్ల ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత.ప్రతి గ్రామం, ప్రతి ఆవాస ప్రాంతం వారీగా తాగునీటి సరఫరాపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీటి వృథాను అరికట్టాలని, ప్రతి కుళాయికి ఆన్-ఆఫ్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ నీటి వనరులైన బోర్లు, చేతిపంపులను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, పంపులు, మోటార్లలో తలెత్తే సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి వనరులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ముందుగానే తనిఖీ చేయాలని, ఈ అంశంపై 15 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని ఆదేశించారు.పశుగ్రాస కొరత నివారణకు ముందస్తు చర్యలు. వేసవిలో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా వ్యవసాయ, పశుసంవర్థక శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లోని పశువుల నీటి తొట్లకు మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట ఉపాధి హామీ పథకం ద్వారా కొత్త నీటి తొట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పశువుల సంఖ్య, అందుబాటులో ఉన్న పశుగ్రాసం, భవిష్యత్తులో అవసరమయ్యే పరిమాణాన్ని అంచనా వేసి ప్రణాళిక రూపొందించాలన్నారు. వరి కోతల సమయంలో లభించే గడ్డిని వృథా చేయకుండా సేకరించి నిల్వ చేసుకోవాలని, గడ్డిని కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పశుగ్రాస విత్తనాల సరఫరా, ప్రత్యామ్నాయ పశుగ్రాస సాగును ప్రోత్సహించాలని తెలిపారు.రబీ సాగులో రైతులు నష్టపోకుండా పంటల ఎంపికలో సీజన్‌లో రైతులు పంటల ఎంపికపై శాస్త్రీయ అవగాహనతో నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భజలాల లభ్యత, సాగునీటి వనరులు, ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకొని సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకునేలా రైతులకు మార్గనిర్దేశం చేయాలన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ, స్వల్పకాలిక పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా పంటలు సాగుచేసి రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనుల ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టగల పనులను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం, ఆవాస ప్రాంతంలో అవసరమైన పనులను గుర్తించి అనుమతులు పొందాలని, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భజలాల పెంపు, గ్రామీణాభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపీడీఓలు, ఏపీఓలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామీణ ప్రజలకు అవసరమైన మేరకు ఉపాధి పనులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ అమలు చేయాలి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, విద్యుత్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మొదటి రెండు రోజుల్లో మండలస్థాయి సమావేశాలు నిర్వహించి, అనంతరం శుక్ర, శనివారాల్లో గ్రామస్థాయి సమావేశాల ద్వారా స్థానిక సమస్యలు, అవసరాలను గుర్తించాలని ఆదేశించారు. గ్రామస్థాయి సమావేశాల్లో సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, రైతులు, గ్రామ పెద్దలను భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించి, గ్రామంలో ఉన్న సమస్యలు, అందుబాటులో ఉన్న వనరులు, అవసరమైన పరిష్కార చర్యలను సమీక్షించాలని సూచించారు. రానున్న 15 రోజుల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పశువుల సంరక్షణ, రైతుల ప్రయోజనాలు, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, డీఆర్ఓ శారదాదేవి, సీపీఓ సౌమ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, గ్రౌండ్ వాటర్ అధికారి, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన సారథుల ఎంపిక

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కాంపాటి రవి..

ఎంఎస్పీ అధ్యక్షుడిగా రాయల నరేందర్

ప్రధాన కార్యదర్శులుగా రాయల శ్రీనివాస్, ఆదేర్ల నాగరాజు ఎన్నిక



**కారేపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు. మాదిగ సామాజిక వర్గ అభ్యున్నతి, సామాజిక న్యాయం, హక్కుల సాధన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కాంపాటి రవి, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా రాయల నరేందర్ ఎన్నికయ్యారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

మండల ప్రధాన కార్యదర్శులుగా రాయల శ్రీనివాస్, ఆదేర్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా లింగబోగు బసవరాజు, కనకమ పవన్ కుమార్, కార్యదర్శులుగా ఎర్రబెల్లి పవన్, ఆదేర్ల నాగార్జున, సహాయ కార్యదర్శులుగా రాయల అంజి, మెరిగ రాజు ఎన్నికయ్యారు.

ఎంఎస్పీ కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా రాయల నరేందర్, అధికార ప్రతినిధిగా దండు ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సరికొండ రాములు, కార్యదర్శిగా చిగురుటి అంజయ్య ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలోకి మాజీ మండల నాయకులు: గతంలో మండల స్థాయిలో బాధ్యతలు నిర్వహించిన నాగేంద్రబాబు, ఆదేర్ల రామారావులను జిల్లా కమిటీలోకి ఎన్నుకున్నారు. నూతన నాయకత్వం సంఘాలను గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు బలోపేతం చేస్తూ, మాదిగ సామాజిక వర్గ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాంపాటి రవి మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘాల అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబరాలు







**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 13 (లోకల్ గైడ్) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, ఆడపడుచులకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుక గొప్పదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ మన సాంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుకునే ఆనందంగా జరుపుకునే ఈ పండగ తెలంగాణ ప్రజల జీవనశైలిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. సామాజిక ఐక్యతను చాటిచెప్పే గొప్పతనం బతుకమ్మ పండుగ అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు భారతీయ సంస్కృతి తెలంగాణ సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయన్నారు. అందులో భాగంగానే ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. నూతన వస్త్రాలు ధరించిన విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు చీరల పంపిణీ





**లోకల్ గైడ్ మియాపూర్:** తెలంగాణ సంప్రదాయ పండగ బతుకమ్మ సందర్భంగా ఆయుష్ స్టూడెంట్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ వివేకానంద వృద్ధాశ్రమంలోని 40 మంది వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఫౌండర్ జి. రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. నిరుపేద వృద్ధులకు అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు స్వరూప్, కలీం, వసంత్, నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 15.తేది నా జాబ్ మేళా నిర్వాంచబడును.





**( లోకల్ గైడ్ 13కామారెడ్డి ప్రతినిధి ) :** కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 15-10-2026 (గురువారం) రోజున ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో గల రూమ్ నెంబర్ 121, జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం, కామారెడ్డి నందు ఈ జాబ్ మేళా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ఆల్యూఎక్సీయ వీజఎకేశీ ఖీఙణ కాం., కామారెడ్డి సంస్థలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఖాళీల వివరాలు: చేయబల్ (బ్రాంచ్ -- 10 రామాయంపేట బ్రాంచ్ -- 10 మాచారెడ్డి బ్రాంచ్ -- 5 పోస్టు: ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (లోన్ డిస్బర్స్‌మెంట్ & కలెక్షన్) విద్యార్హత: 10వ తరగతి నుండి ఏదైనా డిగ్రీ వరకువయస్సు: 18 నుండి 30 సంవత్సరాలు జీతం: నెలకు రూ. 15,000/- ఇన్సెంటివ్స్ ఇతర సౌకర్యాలు: పెట్రోల్ అలవెన్స్, వసతి మరియు భోజన సదుపాయం నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు 2 సెట్ల బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8985612908, 6305743423 జిల్లా ఉపాధి కల్పనాధికారి, కామారెడ్డి

## సీఎంసీ పరిధిలో అనధికార నిర్మాణాలపై కొనసాగుతున్న కూల్చివేతలు

మూడు జోన్ లలో 16 నిర్మాణాలు గుర్తింపు-14 కూల్చివేత, ఒకటి సీజ్







**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మూడు జోన్ లలో అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మొత్తం 16 అనధికార నిర్మాణాలను గుర్తించగా, అందులో 14 నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు-2 నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, ఒక అనధికార నిర్మాణాన్ని సీజ్ చేశారు. జోన్ ల వారీగా చేపట్టిన కూల్చివేతల వివరాలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి జోన్-4 కూకట్‌పల్లి జోన్-4, కుత్బుల్లాపూర్ జోన్-6, మూడు జోన్ ల పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు కొనసాగిస్తూ, గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం, వర్తించే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు సీఎంసీ అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ, గుర్తించిన కేసులపై నిబంధనల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించనున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు నిర్వహించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి, ఉద్యోగ సంఘం నాయకులు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా. కె. రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి లతో కలిసి బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందని తెలిపారు. మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా జరుపుకోనే బతుకమ్మ వేడుకల్లో అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీజీఓల సంఘం రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ రేవతి మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీన టీజీఓ భవన్, నాంపల్లి, హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 15వ తేదీన రంగారెడ్డి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా స్థాయి బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వైభవాన్ని చాటుతూ, బతుకమ్మ పండుగ వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని మహిళా ఉద్యోగులందరూ సమష్టిగా కృషి చేయాలని,బతుకమ్మ పండుగ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ శ్రీమతి రేవతి, కేంద్ర మహిళా విభాగం కోశాధికారి శ్రీమతి శాంతిశ్రీ గారితో పాటు డి. సైదమ్మ, బాలేశ్వరి,రాణి, రాకేష్, మహేష్, ఐశ్వర్య, స్వప్న, సంధ్య, జ్యోత్స్న, ప్రమీల, లావణ్య, స్వాతి, పద్మాంజలి, సమంత, శ్రీదేవి, మైతిలి, రాజ్యలక్ష్మి, రజిత, కరుణ, రవాణి, భాను, పుల్లమ్మ, ప్రశాంతి, మమత, శ్రీలత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రం లో సదాశివనగర్ మండలం ఆహార భద్రతా అధికారి ఆకస్మిక తనిఖీలు





**(లోకల్ గైడ్ 13కామారెడ్డి ప్రతినిధి ) :** గడువు ముగిసిన ఆహార ఉత్పత్తుల తొలగింపు.. నిబంధనలు పాటించని వ్యాపారులకు నోటీసులు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మంగళవారం పలు చిల్లర దుకాణాలు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను గుర్తించి, వాటిని వెంటనే తొలగించి పారవేయించారు. నాణ్యతపై అనుమానం ఉన్న పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. అలాగే, ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం అవసరమైన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు సంస్థలను గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతా అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు కలిగి ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యంఎ ఆహార భద్రతా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని

## ఎస్ఐఆర్ పేరిట ఓట్ల తొలగింపును వెంటనే నిలిపివేయాలి: మారగాని సురేష్ గౌడ్ డిమాండ్



**లోకల్ గైడ్ అక్టోబర్ 13మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (ా×=) ప్రక్రియ పేరిట అర్హులైన ఓటర్ల పేర్లను అక్రమంగా తొలగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని మహబూబాబాద్ టౌన్ బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారగాని సురేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహబూబాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కాలరాసే విధంగా ఈ ప్రక్రియ సాగుతోందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా, లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి ఏకపక్షంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కుట్రపూరితంగా అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని, ఈ ప్రక్రియ వల్ల సామాన్య ప్రజలు, యువత తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని మారగాని సురేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు అక్టోబర్ 16న లక్కీడ్రా

90 దరఖాస్తులు స్వీకరణ జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద్ రెడ్డి.



**( లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి ) :** బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 12వ తేదీన ముగిసిందని జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. బార్ కేటాయింపు ప్రక్రియను ఈ నెల 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు అధికారులు జారీ చేసిన రసీదులతో అదే రోజు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని ప్రధాన సమావేశ మందిరానికి హాజరు కావాలని జిల్లా ఆబ్కారీ అధికారి సూచించారు.

# దుబ్బ తండ సర్పంచ్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మకు బంగారు కానుక!

దుబ్బ తండ, మేకల తండ ఆడబిడ్డలకు రూ.10 వేల విలువైన 100 కిలోల బంతిపూల పంపిణీ..

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు



**కారేపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ న్యూస్):** బతుకమ్మ పండుగను గ్రామ ఆడబిడ్డలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే లక్ష్యంతో దుబ్బ తండ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ప్రత్యేక చొరవ చూపారు. దుబ్బ తండ, మేకల తండ మహిళలకు బతుకమ్మ కానుకగా రూ.10 వేల విలువైన 100 కిలోల బంతిపూలను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే 30 కిలోల పూలను పంపిణీ చేయగా, చివరి రోజు వేడుకల కోసం మరో 70 కిలోల పూలను అందించనున్నారు.

### ఆడబిడ్డలకు అండగా సర్పంచ్

గ్రామ మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ మత్రు నాయక్ ఈ పూల పంపిణీకి ముందుకొచ్చారు. మేకల తండలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ఎదుట నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు. బంతిపూలు అవసరమైన మహిళలు కుర్ర నర్మదను సంప్రదించాలని సూచించారు.

### నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గేట్ కారేపల్లి చిన్న చెరువు (మేకల తండ చెరువు) వద్ద ముత్యాలమ్మ గుడి సమీపంలోని నిమజ్జన ప్రాంతాన్ని డోజర్ సహాయంతో శుభ్రం చేయించి, చదును చేయించారు. అవసరమైన చోట్ల గ్రావెల్ వేయించి ప్రజలు సౌకర్యవంతంగా నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. రాత్రివేళల్లో నిమజ్జనానికి వచ్చే మహిళలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు వద్ద ప్రత్యేక లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. బతుకమ్మకు బంతిపూల కానుక అందించడంతో పాటు నిమజ్జన ప్రాంతంలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ గ్రామ మహిళల పట్ల తన ప్రత్యేక శ్రద్ధను చాటుకున్నారు. పండుగను సంతోషంగా, సౌకర్యవంతంగా జరుపుకునేందుకు చేసిన ఈ ఏర్పాట్లపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేట కలెక్టర్ కు అభినందనలు తెలిపిన బిజెపి నేత శ్రీనివాసులు





**నారాయణపేట అక్టోబర్ 13:**నారాయణపేట జిల్లా లో ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలులో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమ వారం న్యూఢిల్లీలో వ్యవ సాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్న సందర్భంగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు,సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి పగుడాకులశ్రీనివాసులు ఒక ప్రకటనలో అభినందలు తెలిపారు. వ్యవసా య రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రభుత్వ పథకా ల సమర్థవంతమైన అమ లులో జిల్లా యంత్రాంగం చేసిన కృషికి ఈ గుర్తింపు లభించడం విశేషం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందించడం, వ్యవ సాయ సంబంధిత కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో అధికారులు అంకితభా వంతో పనిచేయడం అభి నందనీయమని పేర్కొ న్నారు. జిల్లాలో వ్యవసా య రంగానికి సంబంధిం చిన అభివృద్ధి కార్యక్రమా లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.

## నారాయణపేట జిల్లాను కరువుజిల్లాగా ప్రకటించాలి

తెలంగాణ రైతు సంఘం





**నారాయణపేట అక్టోబర్ 13:** ఎలినినో ప్రభావం వల్ల నారాయణపేట జిల్లాలో 11 శాతం లోటు వర్షపాతం నమోదయిందని రైతు పెట్టుబడి పెట్టి వేసిన పంట చేతికి రాక అప్పుల పాలై విలపిస్తున్నారని కనక తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎకరాకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం అందిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంజిలయ్యగౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్న అనగా అక్టోబర్ 12న నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రైతు సంఘం మూడవ జిల్లా మహాసభలో నారా యణపేట జిల్లా రైతు సంఘం నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకోవడం జరి గిందని తెలిపారు. నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం వ్యవ సాయాన్ని, అన్నదాతను ఆదుకోవడానికి ప్రభుత్వా లు చేయాల్సిన అంశాల పైన పలు తీర్మానాలను ఆమోదించడం జరిగిందని తెలిపారు.మక్తల్ నారాయ ణపేట కొడంగల్ ఎత్తిపోత ల పథకం పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లాలో అన్ని ప్రాంతాలకు సాగునీ రు అందివ్వాలని, మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు అకింపేట ప్యాకేజీని వర్తింప చేయాల ని డిమాండ్ చేశారు. రైతు సంఘం 36 వ జాతీయ మహాసభలు నవంబరు 15 నుంచి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రం లోజరుగనిన్నాయని అన్నారు. ఈ మహాసభల్లో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగాఆమోదించిందని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక . జిల్లా అధ్యక్షులుగా అంజి లయ్య గౌడ్ .జిల్లా కార్యద ర్శిగా గుండెగారి దస్తప్ప. జిల్లా కోశాధికారి రామకృష్ణ. జిల్లా ఉపాధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్, అశోక్ , వడ్డే రాజు సహాయ కార్యదర్శిలూగా నరసింహ, శోక్ .జిల్లా కమిటీ సభ్యులుగా ఎస్ ఆంజనేయులు, సాయి లు ,శివప్ప, బాలరాజు, భూమానంద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అన్నపూర్ణ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నారాయణపేట అక్టోబర్ 13:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు మంగళవారం ఆదిశక్తి రూపంలో దర్శన నిచ్చా రు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై విమలకు సన్మానం.

- కుటుంబ సమేతంగా వెళ్లి శాలువాతో సత్కరించిన భరత్‌కుమార్ మాదిగ.





**లోకల్ గైడ్/బంట్వారం :** బంట్వారం పోలీస్‌స్టేషన్‌లో ఏడాదికి పైగా విధులు నిర్వహించి, సైబరాబాద్‌కు బదిలీపై వెళు న్న ఎస్సై విమలను ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి బార్వాది భరత్‌కుమార్ మాదిగ కుటుంబ సమేతంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై విమలకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ.. బంట్వారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో ఎస్సై విమల అందించిన సేవలను కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్‌శాఖ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించారని పేర్కొన్నారు. బదిలీపై సైబరాబాద్‌కు వెళ్తున్న ఆమెకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవలందించడంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుల నిర్లక్ష్యం పై త్వరలో పాత్రికేయుల పోరుబాట.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.



**హైదరాబాద్, అక్టోబర్ 13:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మాట తప్పిన పాలకుల వైఖరిపై త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, టీజేయు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఏటీ రాజారావు, కే. రాజశేఖర్ యాదవ్ లతో పాటు పలువురు స్థానిక జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా వీరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారని, అక్రెడిటేషన్ కార్డుల పంపిణి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని, జర్నలిస్టుల ఆరోగ్య సమస్య, సామాజిక భద్రతలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందు పడుతున్నారని, ఇంటి జాగల కోసం ఎదురు చూసి ఎంతోమంది జర్నలిస్టులు చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక అనేక చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ళు మూతపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై త్వరలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ఉంటుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ కు జర్నలిస్టులంతా అండగా ఉండాలని, జిల్లాల్లో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. సంగారెడ్డి జిల్లాలో త్వరలో నూతన నాయకత్వంలో మహాసభ జరుగుతుందని తెలిపారు.

## నాగిరెడ్డిపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సై బర్ నేరల పై అవగాహన





**లోకల్ గైడ్ (13కామారెడ్డి ప్రతినిధి ) :** సైబర్ నేరాలు ా్యూ లు ఎవరికీ చెప్పవద్దని ఓటీపీలు ఎవరు అడగరని జాగ్రత్తగా ఉండాలని టోల్ ఫ్రీ నం 1930 గురి కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం గౌరవ నాగిరెడ్డిపేట సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.భార్గవ్ గౌడ్ గారి చూచన మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీ.వీ. మదన్ ౧జ.1757 గారి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యాల నిర్ములన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం:8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలు జరుగకుండా తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్.రామంచ తిరుపతి.ఖ.శేషరావు కానిస్టేబుల్. ప్రభాకర్ సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీ.పవన్ మరియు సిబ్బంది మరియు నాగిరెడ్డిపేట హెడ్ కానిస్టేబుల్ శ్రీ.వీ.మదన్ బ్లూ కోట్స్ా్రజ.ధక్షణపూర్తి ౧+.సాయి కుమార్ గారు ఎల్లారెడ్డి షి టీమ్ా్రజ.శ్రీశైలం షి టీమ్ గురించి వివరించారు.మరియు వివిధ ప్రాంతాలు గ్రామాల నుండి వచ్చిన బ్యాంక్ కస్టమర్స్ పాల్గొన్నారు ధన్యవాదములు

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో గిరిజన విద్యార్థుల పతకాల పంట

విజేతలకు బహుమతులు అందజేసిన నరసింహులు



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని కనుకుర్తి పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో అక్టోబర్ 11 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2026లో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ క్రీడా పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉప్పుసాక, బొజ్జాయిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రజత, కాంస్య పతకాలు సాధించి తమ పాఠశాలలతో పాటు గిరిజన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఉప్పుసాక ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి బి. అభిరామ్ 37 కిలోల విభాగంలో రజత పతకం సాధించగా, ఎనిమిదో తరగతి విద్యార్థి జి. నేహాల్ 35 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా బొజ్జాయిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన బి. అఖిల్ 44 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించి తన ప్రతిభను చాటాడు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నారాయణపేట జిల్లా రెజ్లింగ్ క్రీడల సంఘం అధ్యక్షుడు నరసింహులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆయన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తండ్రి కావడం విశేషం. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలల్లో చదువుకుంటూ రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం వారిలో మరింత క్రీడాస్ఫూర్తిని నింపింది. విద్యార్థుల విజయంతో పాఠశాలల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## సత్వర న్యాయం అందేలా మరింత అంకితభావంతో పనిచేయాలి

సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి




**లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్ 13 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పారా లీగల్ వాలంటీర్లకు సూచించారు. మంగళవారం వివిధ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లలో సేవలందిస్తున్న పారా లీగల్ వాలంటీర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, కేంద్రాల పనితీరును రికార్డుల ఆధారంగా పరిశీలించి, వాలంటీర్లతో ముఖాముఖి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సేవలందించే సమయంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సంస్థ ద్వారా పరిష్కరించిన సమస్యలు, సాధించిన విజయాలను వాలంటీర్లు వివరించగా, వారి సేవలను స్వాతి మురారి అభినందించారు. ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్‌లు, న్యాయ సలహా కేంద్రాల ప్రాముఖ్యతను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా మరింత అంకితభావంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

## నూతన బార్ కు 90 దరఖాస్తులు స్వీకరణ

## జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 13 లోకల్ గైడ్ :** చ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 12వ తేదీన ముగిసిందని జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. బార్ కేటాయింపు ప్రక్రియను ఈ నెల 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు అధికారులు జారీ చేసిన రసీదులతో అదే రోజు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని ప్రధాన సమావేశ మందిరానికి హాజరు కావాలని జిల్లా ఆబ్కారీ అధికారి సూచించారు.

## మిషన్ వైవిధ్యం - యాసంగి లో ఆరుతడి పంటల సాగు

పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న




**లోకల్ గైడ్ అక్టోబర్ 13 :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ లో ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, నిమ్మగడ్డి, కూరగాయలు, మల్బరీ, ఉల్లి, మునగ, పండ్లు, పూలు, నూనె గింజలు, అపరాలు, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం.అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి.పంట మార్పిడినీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, కూరగాయలు పండ్లు పూలు, మల్బరీ, ఉల్లి, నూనె గింజలు, చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి.సేంద్రియ పద్ధతులు, ప్రకృతి సేద్యం చేయాలని జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. ప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండలం కార్లాయి గ్రామంలో అవగాహన కార్యక్రమం సర్పంచ్ శ పుష్ప ఆద్వర్యంలో ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావులు కింద ఆరుతడి పంటలు సాగుచేయాలనీ అవగాహన చేసారు. ఈ కార్యక్రమంలో, రైతులు తాటి పాపయ్య, సురేష్‌గా.జు.గా ముని ప్రసాద్ , ఉద్యాన శాఖ ఫీల్డ్ అధికారులు కిషోర్, రమేష్, విజయపాల్, అగస్టిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటు టీఆర్ఎస్ ఘనత..

## ప్రజలకు చేరువైన పాలన

పెద్దపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



**పెద్దపల్లి, అక్టోబర్ 13 (లోకల్ గైడ్):** కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రజలకు పాలనను చేరువ చేసిన ఘనత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఏర్పడి దశాబ్ద కాలం పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సభలో నాయకులు జిల్లా ఆవిర్భావం, అభివృద్ధి, ప్రజలకు అందుబాటులోకి వచ్చిన పరిపాలనా సౌకర్యాలపై మాట్లాడారు. దాసరి మమతా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా స్థాయి వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. పెద్దపల్లి జిల్లా ఏర్పాటుతో స్థానిక ప్రజల ఆకాంక్షలకు గుర్తింపు లభించిందని, జిల్లా అభివృద్ధికి అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పునాది వేసిందని నాయకులు గుర్తుచేశారు. జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఆనాటి నిర్ణయాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సభలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జిల్లా ఆవిర్భావ దశాబ్ది సందర్భంగా తమ సంఘీభావాన్ని చాటారు.

## ఎస్సై, పోలీస్ ఉచిత శిక్షణకు 100 మంది గిరిజన అభ్యర్థుల ఎంపిక

మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక : డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు గిరిజన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ చందన తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పరిశీలన, శారీరక దారుఢ్య పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో అధికారుల పర్యవేక్షణలో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా మొత్తం 100 మంది గిరిజన అభ్యర్థులను ఎంపిక చేసినట్లు చందన వెల్లడించారు. వీరిలో 67 మంది బాలురు, 33 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన, శారీరక దారుఢ్య పరీక్షల్లో ప్రతిభ, మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఆమె వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సై, పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, పీజీహెచ్ఎం మోతేరు, క్రీడల అధికారి గోపాలరావు, శారీరక విద్యా దర్శకులు రాంబాబు, నాగేశ్వరరావు, పార్వతి, కృష్ణారావు, పీఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుర్కలమద్దికుంట లోప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో

## ఘనంగా బాలల సంబరాలు బతుకమ్మ వేడుకలు



**పెద్దపల్లి, అక్టోబర్ 13:: -(లోకల్ గైడ్ ) :** ఆటపాటలతో చిన్నారుల్లో ఉత్సాహం.. తల్లులకు బతుకమ్మ సంబరాలు : పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో దసరా సెలవులను పురస్కరించుకుని ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు ఈదునూరి పద్మ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్రీడా పోటీలు, తల్లులకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ కా ర్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతం కావడానికి 12 మంది వాలంటీర్లు సహకారం అందించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గ్రామ ప్రజా ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ్ సంస్థ సేవలు అభినందనీయం ఈ సందర్భంగా సర్పంచ్, ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. దసరా సెలవుల్లో విద్యార్థులకు వినోదంతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లులను కూడా భాగస్వాములను చేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పిల్లలు, వారి తల్లిదండ్రులను భాగస్వాములుగా చేస్తూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రథమ్ సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు తల్లుల్లో సాంస్కృతిక సంప్రదాయాల పట్ల ఆసక్తిని ప్రోత్సహించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు వెల్లు వెత్తారు.

## ధారూర్ నూతన ఎస్ఐగా సురేష్ బాధ్యతల స్వీకరణ




**లోకల్ గైడ్, ధారూర్ వికారాబాద్ జిల్లా బ్యూరో (అక్టోబర్ 13 ) :** వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ఐ)గా సురేష్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన రాఘవేందర్ బదిలీ కాగా, ఆయన స్థానంలో సురేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అక్రమ రవాణా, గంజాయి అమ్మకాలు, జూదం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు పోలీస్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని, ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, విలేకరులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ సురేష్‌ను పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఏఎస్ఐలు, కానిస్టేబుళ్ళు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో

## ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

ముఖ్య అతిధులుగా పాల్గొన్న ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి

ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ



**ములుగు జిల్లా( లోకల్ గైడ్ ) :**ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ వేడుకల్లో ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి సిబ్బందితో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు.. వారి వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా,ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్టల రాధిక,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, ఆలోత్ పద్మ దేవ్ సింగ్,గుగ్గిళ్ళ దివ్య సుజన్,గుంటొజు పావని నిరంజన్ చారి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆహార భద్రతా అధికారి ఆకస్మిక తనిఖీలు

గడువు ముగిసిన ఆహార ఉత్పత్తుల తొలగింపు..

నిబంధనలు పాటించని వ్యాపారులకు నోటీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 13 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మంగళవారం పలు చిల్లర దుకాణాలు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను గుర్తించి, వాటిని వెంటనే తొలగించి పారవేయించారు. నాణ్యతపై అనుమానం ఉన్న పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. అలాగే, ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం అవసరమైన ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు సంస్థలను గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతా అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు కలిగి ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం ఆహార భద్రతా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని,గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్,అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు.గ్రామంలో నిర్మించిన కల్వర్టును,అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,పచ్చదనం పెంపొందించడం,పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్,మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి,సర్పంచులు దాడి నగేష్,వంగ రాములు,సాగర్ల లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణా దేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



రాష్ట్ర ప్రజలకు దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్

**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శరన్నవరాత్రుల లో భాగంగా శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమిస్తున్న జగన్మాత తన చల్లని చూపులను మనందరిపై ప్రసరించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అన్నపూర్ణా దేవి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సంతోషం నింపాలని కోరుకున్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ అనే ఆశీస్సులతో రైతులు సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండి దేశం సస్యశ్యామలం కావాలని ప్రార్థించారు. అన్నపూర్ణా దేవి అంటే అన్నానికి అధిదేవత అని, ఆ తల్లి కరుణ ఉంటే ఎవరికీ ఆకలి బాధ ఉండదని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు. నవరాత్రుల పర్వదినాలలో అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. దుర్గమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంపై అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని మిరియాల ప్రీతమ్ తన శుభాకాంక్షల సందేశంలో తెలిపారు.

## ధన్వాడలో ప్రత్తి పంట ప్రదర్శన..




**కాటారం లోకల్ గైడ్ :** కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రైతు తులిసెగారి బాపు ప్రత్తి చేనులో నాథ్ బయోజీన్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నాథ్ సంకేత్ ప్రత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ఇప్పలపల్లి దేవేందర్ మాట్లాడుతూ, నాథ్ సంకేత్ ప్రత్తి ఈ సంవత్సరం తక్కువ వర్షాలు ఉన్నప్పటికీ మంచి పంట దిగుబడి వచ్చిందని అన్నారు. గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను తట్టుకుని పంట ఎప్పుడూ పచ్చగా, ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్తి రకం వేయడం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి, డీలర్ అల్లాడి మహేష్ వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## బాబుల్ రెడ్డి నగర్ లో ఘనంగా దుర్గామాత ప్రత్యేక పూజలు.

### నవరాత్రి ఉత్సవాల్లో అబ్బురపరిచిన చిన్నారుల శాస్త్రీయ నృత్యం.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): బాబుల్ రెడ్డి నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి బాబుల్ రెడ్డి నగర్ లోని బొడ్రాయి వద్ద శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిన్నారుల కూచిపూడి, శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అమృత కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభింభించేల సాగిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన కళా నైపుణ్యం, హావభావాలు, లయబద్ధమైన నృత్యరీతులు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం ద్వారా కూచిపూడి శాస్త్రీయ నృత్య గొప్పతనాన్ని, భారతీయ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతను చాటిచెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీయడంతో పాటు, శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు శాస్త్రీయ నృత్యాలు ప్రతీకలని అన్నారు. కూచిపూడి వంటి ప్రాచీన కళలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలకు మరింత గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అమృత కళాక్షేత్రం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమృత కళాక్షేత్రం ( ప్రెసిడెంట్ ) వంగ శ్రీనాథ్ బాబు గౌడ్ (గురువర్యుని) కె పావని నరేష్ గౌడ్ , శ్రీ నవదుర్గ సమితి వారు మరియు బస్తి వాసులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 21నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం

### జిల్లా ఎస్పీ నితికా పంత్.




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటు అక్టోబర్ 21నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి,విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు ఎస్పీ తెలిపారు.అక్టోబర్ 21నుండి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన అక్టోబర్ 31వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించుతామని తెలిపారు.ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు,పోలీసుల విధులు,త్యాగాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,ప్రజల రక్షణలో పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా రక్తదాన శిబిరాలు,ర్యాలీలు,కొవ్వొత్తుల ర్యాలీలు,అమరవీరుల కుటుంబాలకు పరామర్శ,తెలుగు,ఉర్దు,ఇంగ్లీష్ భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## నేడు పర్వతాపూర్ గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే యం.పి రాక..

**మహిళా సమైక్య భవనం, బిసి కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం..**

**ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్న.. ,**

**మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ హాజరు...**

**బోయ అశోక్ గ్రామ సర్పంచ్ పర్వతాపూర్..**



**లోకల్ గైడ్ న్యూస్ 13 కొందుర్గ్ :** కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ మహిళా సమైక్య భవనం, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా నిర్మించిన బిసి కుల భవనము ఉదయం 9 గంటలకు గౌరవ స్థానిక శాసన సభ్యులు ఈర్లపల్లి శంకరన్న,మహాబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కే రుణమ్మ, ప్రత్యేక హ్వానితులుగా ఆహారై వారి చేతుల మీదుగా ప్రారంభించ బడుతుంది కాబట్టి మండలములోని ప్రజా ప్రతినిధిలు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు అభిమానులు తప్పక హాజరు కావలని గ్రామ సర్పంచ్ బోయ అశోక్ ఆయన మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు...

## ఆల్విన్ కాలనీ సర్కిల్ లో కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

**-అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు ఆదేశం**





**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ఉదయం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ పరిశీలనలో జోనల్ కమిషనర్, ఎస్ఈ, ఏసీపీ, డీఈ (మెయింటెనెన్స్), డీఈ (ఎస్ డబ్ల్యూఎం), అన్ని వార్డుల ఏఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షామ్షిగూడ, ఆల్విన్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, వివేకానంద నగర్ తదితర ప్రాంతాలలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, పౌర మౌలిక వసతుల పనులను కమిషనర్ పరిశీలించారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు, కాంపౌండ్ వాల్స్, శ్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్ల పనుల పురోగతిని సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న అంశాలు, స్థానిక అవసరాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో చర్చించిన కమిషనర్, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని, పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి,భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,భూముల విస్తీర్ణం,హద్దులు,యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం,భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం,భూ ఆక్రమణలు,హద్దుల వివాదాలు,గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.రీ సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి,హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు,మ్యాపులను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు,ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ సర్వే ద్వారా గుర్తించి,నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రీ సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేస్తామని,భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని,వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి,రికార్డులలో నమోదైన విస్తీర్ణం,క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు.రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు,విస్తీర్ణం,యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని,భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు,మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు,భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు.భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి,సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు,నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు.జిల్లాలోని నెన్నెల మండలంలోని 2గ్రామాలలో తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ సర్వే నిర్వహించగా సుమారు 95శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని,వారసత్వంగా వచ్చిన భూముల పంపకం,కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా,అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ సర్వే దోహదపడిందని తెలిపారు.ముందుగా మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.100పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని సోమనపల్లిలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

## గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**ఐక్యత ఫౌండేషన్ 25వ ఉద్యోగ మేళాకు విశేష స్పందన**

**600 మందికి పైగా హాజరు..**

**347 మందికి ఇంటర్వ్యూలు పూర్తి**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13 :** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి, యువతీ యువకులు, మహిళలకు వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లులో నిర్వహించిన 25వ ఉద్యోగ మేళాకు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ మేళాకు 600 మందికి పైగా హాజరుకాగా, 347 మంది అభ్యర్థుల ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తయింది.ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఈ ఉద్యోగ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ, అర్హతలు ఉన్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు అందక ఇబ్బందులు పడుతున్న యువతకు వివిధ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ ఉపాధి అవకాశాలను చేరువ చేయడం ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. యువత ఉపాధికి ప్రత్యేక వేదిక ఉద్యోగ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉద్యోగ ఖాళీలను గుర్తించడం, అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలకు తగిన అవకాశాలను పరిచయం చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు మంచి వేదిక కల్పిస్తున్నారని కొనియాడారు. ఉద్యోగ మేళాలను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా,




యువతకు నిజమైన ఉపాధి అవకాశాలు అందించేలా ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహంఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తున్న వివిధ కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. యువతీ యువకులతో పాటు మహిళలకు కూడా వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించడం ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని చెప్పారు. మహిళలు ఉపాధి పొందడం ద్వారా కుటుంబ ఆదాయానికి తోడ్పడటంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఒక యువకుడికి ఉద్యోగం లభిస్తే అతని జీవితంతో పాటు కుటుంబ భవిష్యత్తు కూడా మారుతుందని అన్నారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొరత లేదని, సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం లభిస్తే వారు తమ భవిష్యత్తును తామే నిర్మించుకోగలరని పేర్కొన్నారు. కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు పొంది ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి ప్రముఖ కంపెనీ మానవ వనరుల విభాగం అధిపతి నిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కంపెనీ మేనేజర్ వీర, మానవ వనరుల ప్రతినిధి మహేష్, ఉద్యోగ అభ్యర్థుల ఎంపిక భాగస్వామి ఎల్.ఎన్. కౌశిక్‌తో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులు జగన్, లక్ష్మణ్, పావని, శిరీష, నితీష్ పాల్గొన్నారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో భాగంగా మ్యాపింగ్ కాని,అనమలిస్ ఓటర్ల నుండి ధ్రువపత్రాల స్వీకరణ,పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్ఐఆర్ 2026 హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,ఎన్నికల సంబంధిత పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో,బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు.మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ,పంచాయతీ రికార్డులు,పరిపాలనా అంశాలను పరిశీలించారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను క్షుణ్ణంగా ధ్రువీకరించి,సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఫారాల పరిశీలన,ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి,నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.విధులలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని,అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ పంచాయతీ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువత నమోదు కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి,అర్హులైన వారికి సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పన్నుల వసూళ్లను లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలని,పంచాయతీ ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటు గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించాలని తెలిపారు.పశు వైద్యశాల సందర్శించి అందిస్తున్న సేవలను పరిశీలించారు.పశుపోషకులకు అవసరమైన పశువైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న విఓ నూతన భవనాలను పరిశీలించి,నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తు పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సునీల్ పాండే,దేవాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ సిడాం రాందాస్,గ్రామ పంచాయతీ,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చలకమల్ల రెంరెడ్డి


## సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన.....

కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సింగరేణి లాభాల్లో కార్మికులకు 34శాతం వాటా కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల500 బోనస్ ప్రకటించడం కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు.మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే పాల్గొన్నారు.15రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,కార్మికుల పిల్లలకు న్యాయం చేస్తామని ఉప ముఖ్యమంత్రి ప్రకటించడం కార్మికుల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటిందని తెలిపారు.సింగరేణి కార్మికుల సంక్షేమం,వారి కుటుంబాల అభివృద్ధి,కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు,ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు,మక్కన్ రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

-మూడు జోన్లలో 16 అనధికార నిర్మాణాల కూల్చివేత



**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపింది. మూడు జోన్ లలో అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ తనిఖీలలో 15 అనధికార నిర్మాణాలను గుర్తించగా, 16 నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన రెండు నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు. జోన్ ల వారీగా కూల్చివేతల వివరాలు: సెరిలింగంపల్లి జోన్-5, కూకట్‌పల్లి జోన్-4, కుత్బుల్లాపూర్ జోన్-7 ఈ సందర్భంగా సీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ.."సీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించేది లేదు. భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. అనుమతులు లేకుండా చేపట్టే ప్రతి నిర్మాణాన్ని గుర్తించి కూల్చివేస్తాం. నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. నగరంలో అక్రమ నిర్మాణాలకు తావులేదు" అని స్పష్టం చేశారు. సిఎంసి పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలను కొనసాగిస్తూ, గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

## నవదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** గోపాలపురం దేవరాజు కాలనీ లో నవదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు... బ్రహ్మశ్రీ నాగిళ్ల వేణుశర్మ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ.. పిల్లలచేత శ్లోక పఠనం దేశం, ధర్మం సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఇక్కడ మహిళలు అందరూ ఐకమత్యం తో బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టేలా కార్యక్రమాలు ఆచరిస్తున్నారు .కమిటీ సభ్యులు పిల్లలకు పెద్దలకు మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందిస్తూ.. రోజుకొక రూపంలో అమ్మవారిని సేవిస్తున్నారు...ఈ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సోమవారం ప్రజావాణి ప్రజలతో నేరుగా కమిషనర్ సమావేశం



**సైబరాబాద్, అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలతో నేరుగా సమావేశమై, వారి సమస్యలు, విజ్ఞప్తులను స్వయంగా విని, సంబంధిత శాఖల అధిపతులతో వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 54 విజ్ఞప్తులు అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్-40, ఇంజినీరింగ్-6, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్)-2, ఎలక్ట్రికల్-1, అర్బన్ బయోడైవర్సిటీ-1, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్-1, ఇతర విభాగాలు-3 ఉన్నాయి. అందిన ప్రతి విజ్ఞప్తిని సంబంధిత శాఖల వారీగా పరిశీలనకు తీసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులను ఆదేశించారు. విజ్ఞప్తులపై చర్యలు తీసుకున్న అనంతరం కూడా వాటి పరిష్కారం వరకు నిరంతర ఫాలోఅప్ నిర్వహించాలని, పెండింగ్‌లో ఉండకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ప్రజావాణి ద్వారా అందుతున్న ప్రతి విజ్ఞప్తిని బాధ్యతతో పరిశీలిస్తూ, ప్రజల సమస్యలకు సకాలంలో పరిష్కారం అందేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

## మెదక్‌లో రైతులకు వరి సాగుపై అవగాహన సదస్సు





**మెదక్ అక్టోబర్ 13 ( లోకల్ గైడ్ ) :** మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు వరి సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, మెదక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. సతీష్ రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు అనువైన విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని, ఎరువులను సరైన మోతాదులో వినియోగించాలని సూచించారు. వరి పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ, పురుగులు, తెగుళ్ల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, వ్యవసాయ నిపుణులు, సుమారు 45 మంది రైతులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

**బీపీ, షుగర్, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవాలి.**

**యశోద హాస్పిటల్స్ న్యూరో వైద్య నిపుణుడు డాక్టర్ శివరామ్ రావు.**




**మెదక్ అక్టోబర్ 13 (లోకల్ గైడ్ ) :** బ్రెయిన్ స్ట్రోక్ ముప్పును తగ్గించుకునేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ న్యూరో వైద్య నిపుణుడు డాక్టర్ శివరామ్ రావు సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. మంగళవారం మెదక్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన బ్రెయిన్ స్ట్రోక్ నివారణ, నరాల సంబంధిత సమస్యలు, ఆధునిక వైద్య చికిత్సలపై వివరించారు.

బీపీ, షుగర్‌పై అప్రమత్తత అవసరం

మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని డాక్టర్ శివరామ్ రావు తెలిపారు. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడంతో పాటు పొగతాగడం, పొగాకు వినియోగం, అధిక మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ నడక లేదా ఇతర వ్యాయామాలు చేయడం, తగినంత నిద్రపోవడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం అవసరమన్నారు. ఇప్పటికే బీపీ, షుగర్ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలని పేర్కొన్నారు.

ఆహారపు అలవాట్లలో మార్పులు ముఖ్యం

రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉప్పు అధికంగా ఉండే పదార్థాలు, నూనెలో వేయించిన ఆహారం, స్వీట్లు, చక్కెర పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ప్రమాద కారకాలను నియంత్రించడం ద్వారా స్ట్రోక్ ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు.

12 లోపంతో నరాల సమస్యలు

చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మంటలు, స్పర్శ తగ్గడం, కండరాల బలహీనత, నడకలో ఇబ్బందులు వంటి లక్షణాలకు విటమిన్ బి12 లోపం ఒక కారణం కావచ్చని వివరించారు. మధుమేహం, ఇతర పోషకాహార లోపాలు, నరాలకు సంబంధించిన వ్యాధుల వల్ల కూడా ఇలాంటి సమస్యలు రావచ్చన్నారు. పాలు, పెరుగు, గుడ్లు, చేపలు, మాంసం వంటి బి12 లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలని, లోపం ఉన్నట్లు అనుమానం కలిగితే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు వాడకూడదని తెలిపారు.

ఆధునిక సాంకేతికతతో మెరుగైన చికిత్స

బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని డాక్టర్ శివరామ్ రావు తెలిపారు. సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌లో మెదడు, నరాల రక్తనాళాల సమస్యల నిర్ధారణ, చికిత్సకు బైప్లేన్ న్యూరో క్యాథ్ ల్యాబ్ వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటి సాయంతో మెదడులోని రక్తనాళాలను పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో ప్రత్యేక చికిత్సలు అందించవచ్చన్నారు.

లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యం.

ముఖం ఒకవైపు వాలిపోవడం, చేయి లేదా కాలు అకస్మాత్తుగా బలహీనపడటం, మాట తడబడటం, మాట్లాడలేకపోవడం, చూపులో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలని సూచించారు. లక్షణాలు కొద్దిసేపటికే తగ్గిపోయినా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం కీలకమని, సకాలంలో ఆసుపత్రికి చేరుకోవడం వల్ల తీవ్ర పరిణామాలను తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుంటూ బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శివరామ్ రావు సూచించారు.

## ఐటీసీ నుంచి భద్రాచలం బ్రిడ్జి వరకు రహదారి సుందరీకరణకు వారం రోజుల్లో ప్రణాళిక

ఆలయ అభివృద్ధి, పుష్కర ఘాట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్ అంకిత్



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులు, పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లతో కలిసి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఉత్తర ద్వారం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో చేపట్టిన స్లాబ్ నిర్మాణం, రక్షణ గోడలు, మట్టి నింపే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆలయం నుంచి గోదావరి స్నాన ఘాట్లకు వెళ్లే రహదారిని పరిశీలించి, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రస్తుతం సుమారు 25 అడుగుల వెడల్పు ఉన్న రహదారిని 30 అడుగులకు విస్తరించే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రహదారి విస్తరణకు అవసరమైన భూమి, అనుమతులు, నిధులు, బిల్లుల పరిష్కారానికి రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వైకుంఠధామానికి వెళ్లే మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు వైకుంఠధామం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. విద్యుత్ దహనవాటికకు సంబంధించిన అనుమతులు, ఇతర అభివృద్ధి పనుల టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఉత్తర వైపు సుమారు 270 మీటర్లు, దక్షిణ వైపు 230 మీటర్ల పొడవున చేపడుతున్న ఘాట్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఘాట్ల వద్ద మెట్లు, దిగే ప్రాంతాలు, రక్షణ గోడలను పటిష్టంగా నిర్మించాలని, పాత గోడలకు పగుళ్లు ఏర్పడిన చోట మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పర్ణశాల వద్ద టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల వసతి కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వసతి గృహం, గోశాల అభివృద్ధి పనులను కూడా కలెక్టర్ సమీక్షించారు. భద్రాచలంతో పాటు చర్ల, అశ్వాపురం, దుమ్ముగూడెం, పర్ణశాల, కిన్నెరసాని పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూపొందించిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. సారపాక బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్, ఐటీసీ నుంచి భద్రాచలం బ్రిడ్జి వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి సుందరీకరణ చేపట్టాలని సూచించారు. రహదారి మధ్య విభాజకాలతో పాటు ఇరువైపులా పుష్పించే మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని, బొగెన్‌విల్లియా వంటి రంగురంగుల పూల మొక్కలతో సుందరీకరణ చేపట్టేందుకు సమగ్ర ప్రణాళికను వారం రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, గత మార్చిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన అనంతరం ఇరిగేషన్, దేవాదాయ, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి, పుష్కరాల ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి, గోదావరి పుష్కరాల గడువులను దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. నిర్మాణ పనుల కోసం సుమారు 200 మంది కార్మికులతో పాటు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యుత్ దీపాల వెలుగులో పనులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భద్రాచలం ప్రధాన పుష్కర క్షేత్రం కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా, పోలీసు భద్రత, వైద్య సేవలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మార్చిలో జరిగే శ్రీరామనవమి ఉత్సవాలతో పాటు జూన్ 27 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని నవంబర్, డిసెంబర్ నెలల నుంచే అవసరమైన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా ప్రారంభించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, రోడ్లు భవనాల శాఖ ఈఈ నాగేశ్వరరావు, దేవస్థానం డీఈ రవీందర్ రావు, తహసీల్దార్ రవికుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో, జీపీ ఈవో శ్రీనివాస్, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి

**జనగణన--2027 రెండో దశ శిక్షణా కార్యక్రమంలో మాట్లాడిన అదనపు కలెక్టర్**

**చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పనిచేయాలని అధికారులకు పిలుపు**

**డిజిటల్ పద్ధతిలో సమాచార సేకరణ, సమాచార గోప్యతపై ప్రత్యేక అవగాహన**




**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** దేశ అభివృద్ధికి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు అత్యంత కీలకమైన జనగణన ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయ పరిమితిలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన--2027 రెండో దశ ప్రక్రియపై ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే ఈ బృహత్తర జాతీయ కార్యక్రమంలో



పాల్గొని పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలిజనగణన విధుల్లో పాల్గొనే ప్రతీ అధికారి, సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అత్యంత చిత్తశుద్ధితో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. "జనగణనలో సేకరించే వివరాల ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన రూపుదిద్దుకుంటాయి. కాబట్టి ప్రతీ వివరమూ అత్యంత కచ్చితత్వంతో ఉండేలా చూడాలి. ప్రతీ అంశంపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలి" అని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు తమకు కేటాయించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం జనగణనను తప్పులు లేకుండా విజయవంతంగా నిర్వహించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

మొదటి దశలో 2,028 ఇండ్ల జాబితా విభాగాల ఏర్పాటు

జిల్లాలో జనగణన మొదటి దశ ఇండ్ల జాబితా తయారీ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రక్రియ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,028 ఇండ్ల జాబితా విభాగాలను (బ్లాకులు) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి దశ విధుల్లో 1,600 మంది ఎన్యూమరేటర్లు, 271 మంది పర్యవేక్షకులు (సూపర్వైజర్లు) పక్కా ప్రణాళికతో బాధ్యతలు నిర్వహించారని ఆయన అభినందించారు. సాంకేతిక పరికరాల వినియోగం -- సమాచార గోప్యత అత్యంత ముఖ్యం ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో దశకు సంబంధించిన సమగ్ర ధివిధానాలు, విభిన్న స్థాయిల అధికారుల బాధ్యతలను నిపుణులు సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా కంప్యూటరీకరించిన పద్ధతిలో చరవాణి యాప్‌లు, సాంకేతిక పరికరాల ద్వారా సమాచారాన్ని వేగవంతంగా ఎలా నమోదు చేయాలి, వివరాల నమోదులో తలెత్తే సాంకేతిక సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి అనే అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. దీనితో పాటు ప్రజల నుంచి సేకరించిన సమాచార గోప్యతను కాపాడడం, సురక్షితంగా ప్రధాన సర్వర్లలో భద్రపరచడం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు.దముఖ్య అధికారుల భాగస్వామ్యం ఈ శిక్షణా కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, ప్రణాళికా శాఖ రిటైర్డ్ డైరెక్టర్ దయానంద్, సహాయ సంచాలకులు (ఏడీ) రవిచంద్ర, శిక్షణాధికారి జంగయ్యలతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన సంబంధిత అధికారులు, సాంకేతిక సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## దసరా నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానించిన యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్.





**జల్ పల్లి అక్టోబర్ 13, ( లోకల్ గైడ్ ):** దసరా సందర్భంగా శ్రీరామ కాలనీ లో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలను శ్రీరాం కాలనీ యంగ్ ఇండియన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం శ్రీనగర్ కాలనీ ఆమె నివాసానికి ఆహ్వాన పత్రికను అందజేశారు కంటెస్టెడ్ ఎంపీటీసీ, కంటెస్టెడ్ కౌన్సిలర్ జల్ పల్లి డివిజన్ మహిళా నాయకురాలు కర్నాటి పద్మ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, డి.రమేష్ ముదిరాజ్,శ్రీరాం కాలనీ యంగ్ ఇండియన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్మాత అమ్మవారి ఆశీస్సులతో పవిత్రమైన దేవీ తొమ్మిది రోజుల దివ్య అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారని తెలిపారు. అదేవిదంగా ఈ పవిత్రమైన నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మి కాలనీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని లక్ష్మి కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలకు ఉపయోగించినట్లు గుర్తించి సీజ్ చేసిన జేసీబీలు, టిప్పర్ లారీలకు సంబంధించిన పూర్తి వివరాలను చర్ల మండల తహసీల్దార్ వెంటనే వెల్లడించాలని అన్నారు. వాహనాలను సీజ్ చేసినట్లు ప్రకటించడంతో సరిపెట్టకుండా, వాటిపై తదుపరి తీసుకున్న చర్యలు, తవ్వకాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మి కాలనీలో జరిగిన గ్రావెల్ తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ తవ్వకాలకు ఎవరైనా అనుమతులు ఇచ్చినా, సహకరించినా వారి పాత్రను గుర్తించి, తప్పు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రాజు దొర కోరారు. ప్రభుత్వ ఆదాయానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజలకు చెందిన సహజ వనరులను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. తక్షణమే శ్వేతపత్రం విడుదల చేసి పూర్తి వివరాలను వెల్లడించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు చట్టపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని ఇరప రాజు దొర స్పష్టం చేశారు. ప్రజా వనరుల పరిరక్షణే తమ లక్ష్యమని, అక్రమ తవ్వకాలపై బాధ్యుల జవాబుదారీతనం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## ఆమనగల్లు ట్రాఫిక్ సీఐగా శంకరయ్య బాధ్యతల స్వీకరణ



ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి

**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13:** ఆమనగల్లు నూతన ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమనగల్లుకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయడంతో, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ క్రమంలో గతంలో షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన శంకరయ్యను ఆమనగల్లుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆవరణలో గతంలో సీఐ కార్యాలయంగా వినియోగించిన భవనంలో తాత్కాలికంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలో పెరుగుతున్న వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం, వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చూడటం ట్రాఫిక్ పోలీసుల ముందున్న ప్రధాన బాధ్యతలుగా ఉన్నాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ శంకరయ్య మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రధాన కూడళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా నిలపకుండా, రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలో సురక్షితమైన, సజావైన రాకపోకలకు అవసరమైన చర్యలు చేపడతామని ట్రాఫిక్ సీఐ శంకరయ్య పేర్కొన్నారు.

## ఓం శ్రీ మాత్రే న?

ఆమనగల్లు పట్టణం । రంగారెడ్డి జిల్లా!



దేవి నవరాత్రుల పవిత్ర ప్రారంభం సందర్భంగా, రెండవ రోజైన శ్రీ గాయత్రీ దేవి అమ్మవారి అవతారంలో, ఆమనగల్లు పట్ట ణంలోని టీమ్ శ్రీ దుర్గా భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అమ్మవారిని బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు వారి సతీమణి ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి తల్లోజు గీతా చారి గార్లు సతి సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# డిండి లిఫ్ట్ ప్రాజెక్టును రద్దు చేయాలి

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

అక్టోబర్ 17న కల్వకుర్తిలో మహాధర్నా.. రైతులు, ప్రజలు తరలిరావాలి: జేఏసీ పిలుపు

**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13:** డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17వ తేదీ శనివారం కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మహాధర్నా నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. రైతులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి ఈ సందర్భంగా



జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తికాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో నాలుగు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ల నిర్మాణం కూడా పూర్తికాలేదని ఆరోపించారు. కాలువలు పిచ్చిమొక్కలతో నిండిపోవడంతో సాగునీటి లక్ష్యం నెరవేరడం లేదని విమర్శించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. డిండి పథకాన్ని రద్దు చేయాలిదాదాపు రెండు దశాబ్దాల పోరాటం అనంతరం



సాధించుకున్న పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటిని డిండి ఎత్తిపోతల పథకం పేరుతో నల్గొండ జిల్లాకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ హరిత ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు పరిధిలోని అంశాలు ఉన్నప్పుడు, దానిలో భాగంగా పేర్కొంటున్న డిండి పనులను ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. డిండి పథకం వల్ల కల్వకుర్తి ప్రాంతంలోని పలు గ్రామాల భూములు, నివాసాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**సాగునీటి హక్కుల కోసం మహాధర్నా**

కార్వెంగ, ఉల్పర, నూకలచింతవాడిక తండా, ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా, అజీలాపూర్, ఇర్విన్, నల్లచెరువు తదితర గ్రామాల ప్రజల భూములు, నివాసాలకు ముప్పు వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. రైతుల సాగునీటి హక్కులు, ప్రజల ఆస్తులను కాపాడటంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ప్రధాన డిమాండ్లతో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని రైతులు, యువత, ప్రజలు ఐక్యంగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కన్వీనర్ రాఘవాచారి, కో-కన్వీనర్లు చెన్నై కిష్టయ్య, జంగయ్య, ఖలీల్, తిమ్మప్ప, కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, యువజన జేఏసీ నాయకుడు పరమేష్ తదితరులు మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆమనగల్లులో కన్యకా పరమేశ్వరి, భక్త మార్కండేయ ఆలయాల్లో శరన్నవరాత్రి శోభ!

అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి







**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 11:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ భక్త మార్కండేయ దేవాలయాల్లో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు భక్తుల సందడితో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ భక్త మార్కండేయ దేవాలయాల్లో అర్చకులు కిట్టయ్య, విఘ్నేష్ శర్మ, రాఘవేందర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లోని మూలవిరాట్ అమ్మవార్లకు విశేష అలంకరణలు చేసి, పుష్పాలతో అలంకరించి పూజలు సమర్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఆలయాల్లో భక్తుల రాకపోకలు పెరిగాయి. అమ్మవారి నామస్మరణలు, పూజా మంత్రాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఆర్యవైశ్యులు, పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు, మహిళలు, పట్టణ ప్రముఖులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో ఆమనగల్లు పట్టణంలో పండుగ : శ్రీ అన్నపూర్ణా దేవి నెలకొంది.

## బతుకమ్మ, దసరా వేడుకలకు పటిష్ట భద్రత కల్పించాలి

తుక్కుగూడ లో డీసీపీ ని కలిసి కోరిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ పత్యా నాయక్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13:** ఆమనగల్లు పట్టణంలో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ పత్యా నాయక్ పోలీసు అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం తుక్కుగూడలో డీసీపీని కలిసి పట్టణంలో పండుగల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ వేడుకలు, దసరా సందర్భంగా జమ్మి పూజలు, రావణ దహన కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పండుగలను ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో, సంతోషంగా జరుపుకునేలా పోలీసు శాఖ సహకారం అందించాలని పత్యా నాయక్ కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు రక్షణ కల్పించేలా భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మున్సిపాలిటీ నాయకుడు కండె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఉత్సవ రథం పనులను పరిశీలన

ల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** భద్రకాళి దేవాలయంలో రథోత్సవం నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్న ఉత్సవ రథం పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. రథోత్సవ ఏర్పాట్ల వివరాలను ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ కార్య నిర్వహణాధికారి సునీత ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆలయ మాడవీధుల్లో ఉత్సవ రథం సజావుగా తిరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువులో తగినంత నీటి వసతి లేనందున తెప్పోత్సవానికి తాత్కాలికంగా నీటి కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రాంప్రసాద్, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భద్రకాళి తాగునీటి జలాశయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రకాళి తాగునీటి జలాశయానికి దేవాదుల నీరు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రాం జీ పథకంలో కూలీలకు ఉపాధి పనిదినాలను పెంచాలి

జలసిరి కార్యక్రమంలో ఉన్న అన్నీ పనులను ప్రారంభించి పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,అక్టోబర్13(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో డీఆర్డీవో, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం.ప్రస్తుతం ఉన్న ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా వీబీజీ రాం జీ పథకంలో భాగంగా కూలీలకు ఉపాధి పనిదినాలను పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో డీఆర్డీవో, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విబిజి రాంజి పథకం ద్వారా పనిదినాలు కల్పించడం, వీవో భవనాలు, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్స్, తదితర అంశాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... జలసిరి కార్యక్రమంలో ఉన్న అన్నీ పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. మంజూరైన గ్రామైక్య సంఘ (వీవో) భవనాల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో వీవో బిల్డింగ్ ఉండేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ తీర్మానంతో వీవో భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు అధికారులు ఇవ్వాలన్నారు. ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాల పెంపునకు బోర్ వెల్ పాయింట్ల మంజూరు కు ప్రతిపాదనలను అందించాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో గుర్తించిన పనులకు త్వరగా అంచనాలను తయారుచేసి ంజూరు చేయాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ రాజ్ గోపాల్ రావు, డీఈలు శ్రీనివాస్ రావు, శిరీష, యుగంధర్, ఎంపీడీవోలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు రాజవర్ధన్ హఠాన్మరణం



**నారాయణపేట అక్టోబర్ 13:** బి ఆర్ ఎస్ పార్టీ నారాయణ పేట పట్టణ మాజీ అధ్యక్షులు న్యాయవాది కోట్ల రాజవర్ధన్ రెడ్డి మంగళవారం హఠాన్మరణం చెందారు.ఆయన భౌతిక కాయాన్ని వారి స్వగృహం మక్తల్ నియోజకవర్గం రామసముద్రం గ్రామానికి తరలించారు.మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాపన్‌పల్లిలో ఘనంగా సవరమవ్వ జాతర

ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ శ్రీనివాస్



**నారాయణపేటఅక్టోబర్ 13:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో మంగళవారం సవరమవ్వ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో సామాజిక కార్యకర్త, తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు, బాపన్‌పల్లి సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ ఉత్సవాల్లో ఉషపోళ్ల నర్సింహులు నారనోళ్ల రమేష్షి. వెంకట్ డి. నర్సింహులు (ఆర్మీ) పతికొళ్ల వెంకటప్ప మెట్టు రాములుఎం. నాగేష్ నారనోళ్ల వెంకటేష్ఉషపోళ్ల వెంకటప్పమెట్టు శ్రీనివాస్ జనగారి బుగ్గప్పసంజపోళ్ల చెన్నప్పజి. నాగప్పమెట్టు విశ్వనాథ్కాయరాం వెంకటే ష్ మొక్కులు చెల్లించుకు న్నారు.ఈ జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెల కొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల నాయకులునారాయణరెడ్డి, రమేష్ గ్రామస్తులు గవినోళ్ల జనార్దన్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\